RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం


Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :256 || హైదరాబాద్ || శుక్రవారం,నవంబర్ 29, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# ధరణి అర్జీలకు మోక్షం?





- పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ ఫోకస్
- లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలి
- అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలి
- ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదు
- ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి

హైదరాబాద్

ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇవాళ (గురువారం) అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి

- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం
- గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం
- పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం
- పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్

హైదరాబాద్

విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వసతిగృహాల్లో తరచూ ఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాధ్యులైన వారిపై వేటు వేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.





### వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సి.59 రాకెట్ ప్రయోగం

- డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 మరో రాకెట్‌ను ఇస్రో ప్రయోగించనుంది
- ఈ రాకెట్ ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.



## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను

- అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని
- హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతాం
- రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తా
- మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్


# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

- తెలంగాణకు కేంద్రం అదిరిపోయే శుభవార్త...
- 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే.
- కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల.
- ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ
- ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం



వరంగల్

ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను



## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్ అంటూ బెదిరింపు కాల్

**అప్రమత్తమైన పోలీసులు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.



### ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

- రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద పేలిన బాంబు
- పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం
- పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్‌ను పోలీసుల గుర్తింపు

## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి.
- హాజరైన కుటమి హేమాహేమీలు

# సంపాదకీయం

## వాయు కాలుష్య కట్టడిలో వైఫల్యం

పెరుగుతున్న కాలుష్యాన్ని కట్టడి చేయడానికి 2019 జనవరిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఎపి)ను ప్రారంభించినా, గత ఐదేళ్లలో అనుకున్న ఫలితాలు సాధించలేదు. తక్కువ కాలుష్యం కలిగిన నగరాలకు ఈ పథకం కింద నిధులు భారీగా కేటాయించారు. ఈ కార్యక్రమం లక్ష్యం రోడ్డు దుమ్మును నివారించడం. అంతేతప్ప ప్రస్తుతం పీడిస్తున్న వాయు కాలుష్యం తదితర ఇతర కాలుష్యాల నివారణ ప్రసక్తి ఇందులో చేర్చలేదు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఈ ఎన్‌సిఎపి ని ప్రారంభించింది. 2024 నాటికి కాలుష్య రేణువుల పిఎం 2.5, పిఎం 10 స్థాయిలను 2024 నాటికి 20 నుంచి 30 శాతం వరకు తగ్గించాలన్నదే ఈ పథకం లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఈ లక్ష్యాన్ని 2025 వరకు పొడిగించారు. దేశంలో వాయు నాణ్యత సూచిక 8 కాలుష్య కారకాలతో రూపొందించబడింది. అవి పిఎం 10, పిఎం 2.5, ఎన్‌ఒ 2, ఎస్ఒ 2, కార్బన్ మోనాక్సైడ్ (సిఒ.03), ఎన్‌హెచ్3, పిబి తదితర కాలుష్య కారకాలను పేర్కొన్నారు. వాయు కాలుష్య ప్రధాన భాగాలు గాలిలో ఉండే పిఎం 2.5, పిఎం 10 కణాలు. ఈ కణాల స్థాయి గాలిలో పెరిగినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతుంది. వాయు నాణ్యత సూచిక 050 మధ్య ఉంటే అది మంచిగానే పరిగణిస్తారు. అలాగే 51100 మధ్య ఉంటే సంతృప్తికరంగా పరిగణిస్తారు. 101200 మధ్య ఉంటే మధ్యస్తంగా పరిగణిస్తారు. 201300 కొంత ప్రమాదకరంగా, 301400 ఉంటే మరీ ఎక్కువగా, 401500 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే పరిస్థితి తీవ్రంగా పరిగణిస్తారు. ఢిల్లీలో గాలి నాణ్యత కొన్ని సార్లు 500 దాటుతుంది.పిఎం అంటే ఘన, ద్రవ కాలుష్య అణువులు గాలిలో తేలియాడుతుండడం. పిఎం 10 స్థాయి అంటే ఘనపు మీటర్‌కు 60 మైక్రోగ్రాములు కన్నా ఎక్కువగా ఉండడం. ఇలా ఉంటే గాలి నాణ్యత బాగా క్షీణించిందని అర్థం. ఈ నేపథ్యంలో ఎన్‌సిఎపి కింద 2019 నుంచి 2024 మధ్య కాలంలో వివిధ రాష్ట్రాలకు రూ. 10,595 కోట్లు కేటాయించారు. మొత్తం 131 నగరాలను లక్ష్యంగా చేశారు. ఈ కేటాయింపులో రూ. 65.3 శాతం అంటే రూ. 6922 కోట్లు వినియోగమయ్యాయి. అయినా సరే గత ఐదేళ్ల సరాసరి పర్టిక్యులేట్ మాటర్ 10 (పిఎం 10) ఇంకా సురక్షిత పరిధి 60ని మించి విస్తరించింది. ఆయా నగరాల్లో కాలుష్య కట్టడికి నిధుల వినియోగం సరిగ్గా జరగలేదు. నగరాల్లో టాప్ మూడు ముంబై రూ. 938 కోట్లు, కోల్‌కతా రూ. 846 కోట్లు, హైదరాబాద్ రూ. 551.05 కోట్లు, అత్యధికంగా నిధులు అందుకున్నాయి. క్రమంగా ఈ నగరాలు 60.2 శాతం, 79.6 శాతం, 73.8 శాతం, నిధులు వ్యయం చేశాయి. ఈ నగరాల ఐదేళ్ల వార్షిక సరాసరి పిఎం 10 స్థాయిలు ఘనపు మీటర్ గాలిలో క్రమంగా 104, 99, 85 మైక్రోగ్రాముల వంతున ఉన్నాయి. ఫరీదాబాద్‌కు రూ.73 కోట్లు, ఘజియాబాద్‌కు రూ. 136 కోట్లు, ఢిల్లీకి రూ. 42 కోట్లు నిధులు అందాయి. ఈ నగరాలు క్రమంగా 38.9 శాతం, 97.8 శాతం, 29.5 శాతం వంతున ఖర్చు చేశాయి. ఇంతేకాకుండా 131 నగరాల్లో పిఎం 10 స్థాయిలు సరాసరిన 210, 204, 200 వంతున కొనసాగుతున్నాయి. దీన్ని బట్టి వాయు నాణ్యతను కట్టడి చేయడం పెద్ద సవాలుగానే ఉంటోందని తెలుస్తోంది. అయితే నగరాలకు కేటాయించిన ఈ నిధులు చాలా వరకు 64 శాతం వంతున రోడ్డు దుమ్మును నివారించడానికే వినియోగించినట్టు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ 2024 జులై నివేదిక వెల్లడించింది. బయోమాస్ (పంట వ్యర్థాలు వంటివి) దహనాల నివారణకు 14.51శాతం, వాహనాల రంగానికి రూ. 12.63 శాతం, భవనాల కోసం రూ. 6 శాతం, 0.61 శాతం పారిశ్రామిక రంగానికి వెచ్చించారు.ఉత్తరాది ప్రాంతాల్లో పంట మార్పిడి విధానాల వంటివి పంట వ్యర్థాలను మండించడాన్ని కొంతవరకు తగ్గించగలుగుతాయని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ చైర్ ప్రొఫెసర్ గుఫ్రాన్‌బేగ్ సూచించారు. పారిశ్రామిక కాలుష్యం నియంత్రణకు పర్యవేక్షక వ్యవస్థ, విధానపరమైన నిబంధనలు, ప్రమాణాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. రిజిస్టర్ కాని చిన్నతరహా పరిశ్రమలు నిబంధనలు పాటించడంలో విఫలమవుతున్నాయి. అంతేకాదు భారీ పరిశ్రమలు కూడా కాలుష్య నివారణ నిబంధనలు పాటించి తగిన చర్యలు తీసుకోవడం అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచం లోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియాలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అవి లాహోర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల పొలిమేరల్లోని పొలాల్లో ధాన్యాన్ని వేరు చేసిన తరువాత మిగిలిపోయిన గడ్డి వంటి వ్యర్థాలను తగులబెడుతుండడం వాయు కాలుష్య తీవ్రం కావడానికి దోహదమవుతోంది. ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగమసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతోంది. దీంతో గాలిచలన వేగం తగ్గి వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతోంది. గత నవంబర్‌లో పంట వ్యర్థాల దహనాలు ఢిల్లీని ఎంత ఉక్కిరిబిక్కిరి చేశాయో మనకు తెలిసిందే. పంజాబ్, హర్యానా, సహా ఉత్తరాది రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం నిరాఘాటంగా సాగుతోంది. ఈ పంట దహనాలతో పాటు దీపావళి బాణసంచా కాల్పులతో ఢిల్లీతో సహా మొత్తం ఏడు నగరాల్లో కాలుష్య స్థాయి ఘనపు మీటర్‌కు 500 మైక్రోగ్రాముల స్థాయిని దాటేసింది. ఇదిలా ఉండగా ఢిల్లీలో మంగళవారం ఉదయం కాలుష్య స్థాయి 401 నుంచి 450 వరకు తీవ్ర కేటగిరీకి చేరుకుంది. అంతకు ముందు సోమవారం 294 స్థాయి రికార్డు అయింది. గత కొన్ని నెలలుగా ఢిల్లీ వంటి ఉత్తరాది నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో వెంటాడుతుండడం ప్రజారోగ్యంపై విపరీత ప్రభావం చూపిస్తోంది.

# పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలబడలేమా !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పాలస్తీనా ప్రజలకు గౌరవం, మానవ హక్కులు, న్యాయం, ఆత్మ విశ్వాసం ఇనుమడించే విధంగా ఐరాస సభ్య దేశాలు, ప్రపంచ మానవాళి గళం కలపవలసిన సందర్భంగా ప్రతి ఏట 29 నవంబర్ రోజున "అంతర్జాతీయ పాలస్తీనా ప్రజలతో సంఘీభావ దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సాలిడారిటీ విత్ ది పాలస్తీనా పీపుల్)" పాటించుట 1978 నుంచి ఆనవాయితీగా మారింది. 07 అక్టోబర్ 2023న హమాస్ సంస్థ ఇజ్రాయిల్‌పై ఆకస్మిక రాకెట్ దాడులు చేయడంతో 1,139 మంది చని పోవడంతో ప్రతీకారంగా ఇజ్రాయిల్ ప్రతి దాడులు చేయడంతో రెండు ప్రాంతాల మధ్య ఇప్పటి వరకు భీకర యుద్ధం కొనసాగుతోంది. నేడు ఇజ్రాయిల్ చేస్తున్న దాడులతో పాలస్తీనా ప్రజలు, ముఖ్యంగా గాజా ప్రాంత ప్రజలు, పిల్లలు/మహిళలు నిరాశ్రయులు కావడం, ఆవాసాలు నేల మట్టం కావడం, 43,000 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, ఈ మారణహోమం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. మానవ హక్కుల హననంతో సంక్షోభంలో పాలస్తీనియన్లు: నేడు పాలస్తీనా ప్రజలు అత్యంత ప్రమాదకర మానవ హక్కుల సంక్షోభంలో పడడంతో ప్రపంచ పౌర సమాజం వారి పక్షాన నిలిచి సంఘీభావం తెలుపుతున్నది. ప్రస్తుతం వెస్ట్ బ్యాంక్, ఈస్ట్ జెరుసాలెమ్ ప్రాంతాలను ఇజ్రాయిల్ ఆక్రమించి మిలటరీ ఆపరేషన్స్, ఆవాసాల విధ్వంసాలు, బలవంతంగా ఖాళీ చేయించడం, అక్కడి ప్రజలను హింసించడం,

ప్రాణాలు తీస్తామని బెదిరించడం కొనసాగుతూనే ఉన్నది. వెంటనే బేషరతుగా కాల్పుల విరమణ ఒప్పందంపై ఇరు ప్రాంతాలు సంతకాలు చేయడం, బంధాలను విడుదల చేయడం, అక్రమంగా ఆక్రమించిన పాలస్తీనా భూభాగాన్ని ఖాళీ చేయడం జరగాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నది. ఐరాస ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు: ఐరాస సర్వసభ్య సమావేశం సూచించినట్లుగా రెండు భాగాలు లేదా రాజ్యాలుగా (అరబ్, జూయిష్) విడిపోయి, జెరుసాలెమ్ రాజధానిగా రెండు రాజ్యాలు శాంతి, సహజీవన విలువలతో జీవించాలని కోరుతూ 29 నవంబర్ 1947 రోజున తీర్మానించడం జరిగింది. ఆ చారిత్రాత్మక రోజుకు గుర్తుగా ప్రతి ఏట "అంతర్జాతీయ పాలస్తీనా ప్రజలకు సంఘీభావ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 29 నవంబర్ వేదికగా అంతర్జాతీయ సమాజం పాలస్తీనా పక్షాన నిలవడం, వారి హక్కుల కోసం గళమెత్తడం, స్వయం నిర్ణయాలు తీసుకోవడం, వారి ప్రాంతాన్ని వారే పాలించుకోవడం, వలస వెళ్లిన వారు తిరిగి తమ పూర్వపు గృహాలు/ఆస్తులపై హక్కులను పొందడం లాంటి కనీస విషయాల్లో పాలస్తీనాకు సంఘీభావంగా నిలబడడం జరుగుతున్నది.

పైన పేర్కొన్న అంశాలను అర్థం చేసుకొని పాలస్తీనా ప్రజలకు తమ కనీస హక్కులను కల్పించాలని, వారు కూడా తమ కలల సాకారంతో శాంతియుతంగా జీవించడానికి అవకాశం కల్పించాలని కోరుకుందాం. నేడు ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని, శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రపంచ మానవాళి కోరుతున్నది.

# కేసిఆర్ ఆమరణ దీక్ష పూర్వాపరాలు

**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ, రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన దినం.**



ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసిన చారిత్రక సందర్భం. నాలుగున్నర కోట్ల ప్రజలను ఒక్క టి చేసి, ఊరూ వాడను ఏకం చేసి, ముక్తకంఠంతో ఉద్యమ అగ్రనేత కు యావత్ తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలిచిన రోజు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెరాసను స్థాపించి, లక్ష్య సాధనకై, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెరవక, అలుపెరుగని పోరాట స్ఫూర్తితో, లక్ష్య సాధన పై అకుంఠిత విశ్వాసంతో, మరణ శాస నాన్ని స్వయంగా లిఖించుకుని, సంతకించ డానికి సంసిద్ధమై ప్రాణ త్యాగానికి తెరాస అధినేత సిద్ధమైన రోజు. అదే కేసిఆర్ ఆమరణ దీక్ష ప్రారంభానికి సిద్ధమైన రోజు. కేసిఆర్ త్యాగ నిరతే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి పునాది యనేది వివాద రహిత అంశం. కాదనలేని వాస్తవం. 2009 నవంబర్ 29న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం. ఆమరణ నిరాహార దీక్షకు ముందు వ్యూహరచన, మానసిక సన్నద్ధం కోసం 26వ తేదీ సాయంత్రం కేసిఆర్ కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీరతిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గమధ్యలో అదుపులోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి.అనాటి అర్ధరాత్రి ఎమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది. 29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు ఛౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టుకు నిరసనగా అల్గునూరు ఛౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్%ా% కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు.కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో%ా% తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉరకలెత్తింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదం తొక్కింది. శాతవాహన శివాలెత్తింది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు పిడికిళు దించలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు. కోట్ల గొంతుకలు ఒక్కటయ్యాయి. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంబించి పోయాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి.అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమకారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# రైతు కోసం గళమెత్తిన సంస్కర్త

పందొమ్మిదవ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జోతిరావు పూలే. జోతిరావు తండ్రి గోవింద్ రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూనాలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుండి వచ్చిన పూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు. ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలా వరకు సామాజిక దోపిడి. ఆర్థిక దోపిడి కలిసే ఉంటాయి. మన దేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. కనుక పూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూనా ప్రజల చేత 'మహాత్మా' అన్న బిరుదు పొందిన పూలే 1827 ఎప్రిల్ 11న పూనాలో పుట్టారు. 1890 నవంబర్ 28న మరణించారు. ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి పూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏళ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణిలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చిందన్నది దాచిపెట్టలేని నిజం. వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన పూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. పూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరపు ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూ మతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్ లాల్ నెహ్రు చెప్పినట్లు ఆ సంస్కరణలు సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. పూలే దానికి ఒక మినహాయింపు.హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని పూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశ వాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి, దోపిడికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు. బ్రాహ్మణోమ దైవతం ( బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్ర రైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు. రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టక ముందు నుండే మొదలు పెట్టారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో పూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు. బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమి శిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ పూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దాని వల్ల ఆ కుటుంబాలకు భూమి శిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్ది పాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు. తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్ధాకలితో చస్తున్నారని పూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని పూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన శతాబ్దంన్నర క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్ల పవిత్రం అపవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకొన్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని పూలే డిమాండ్ చేశారు. అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారికి వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను 6వ తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంత కాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా పూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు.ముప్పయ్యేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరిస్తుంది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమ పద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు. వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెడుతున్నారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడ్తారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తున్నారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని పూలే విమర్శించారు.వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా పూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరపు దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలి. వాటి ఉపయోగంపై శిక్షణివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపు నీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగుబడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాల నుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి. కమ్మరి, వడ్రంగి పని నేర్చుకొన్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయ శాఖ, మిలిటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు. ఉన్నతాధికారుల జీతాలు తగ్గించాలని కోరారు. చిన్ననాటి ముస్లిం స్నేహితుల వల్ల తనకు హిందూ మతంలోని స్వార్థం ఏమిటో అర్థమయిందన్నారు. తనకు జ్ఞానభిక్ష పెట్టిన స్కాటిష్ మిషన్‌కు, ప్రభుత్వ పాఠశాలలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర సర్వే ఆన్లైన్ డేటా నమోదులో పొరపాట్లకు తావివ్వకండి

**– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ఆన్లైన్ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలి**

**సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డేటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్**

నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి)సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.



గురువారం నాడు జిల్లా లోని తెలకపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు.తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500 సర్వే పత్రాలను ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తాహసిల్దార్ లకు సూచించారు. తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు.డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు

కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కందనూలు నిరంజన్**

నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి కందనూలు నిరంజన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్ సమీపంలో ప్రకాశం హాల్లో నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శిశు, స్త్రీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తదితర సహచర మంత్రివర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తదితరులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగులు



ఎదుర్కొంటున్న పలు సమస్యలు నేరుగా వారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అవకాశం ఉంటుందన్నారు 317 జీవో తోనే దివ్యాంగ ఉద్యోగస్తులు అనేక సమస్యలు ఎదుర్కొని ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు 2016 చట్టం దివ్యాంగులకు సరిగా అమలు కాక విధులు నిర్వహిస్తున్న దగ్గర అనేక అవమానాలు ఇబ్బందులకు గురవుతున్నారని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులకు కన్వీన్స్ అలవెన్స్ ఇంప్లిమెంటేషన్ కావడం లేదని అన్నారు మరియు ప్రభుత్వం ముందు ఆర్థికపరమైన అంశాలు కాకుండా జనరల్ గా పరిష్కారమయ్యే పలు విషయాలు పెట్టనున్నామని అదేవిధంగా కొత్త జిల్లాల వారిగా దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు వేసి వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని అన్నారు కావున నాగర్ కర్నూల్ జిల్లా దివ్యాంగ ఉద్యోగస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు

# నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు: డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య



నడికూడ, నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) : నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలుంటాయని డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య అన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చే సి, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం సిబ్బం ది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నడికూడ పాత జీపీలో నిర్వహిస్తుండగా, నూతన భవనానికి ప్రతిపాదన చేయను న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్అనూహ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుల్లో రాణిస్తే ఉజ్వల భవిత అందుతుంది జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

***తెలకపల్లి బిసి బాలుర గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ***

నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి)విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాడు జిల్లా లోని తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్లను, వంట వండే పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని, చదువుకుంటేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు . విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మెను ప్రకారం భోజనం అందించాలన్నారు.గురుకులానికి వచ్చే బియ్యాన్ని ముందుగానే పరిశీలించి నాణ్యతగా ఉంటేనే తీసుకోవాలని, బియ్యంలో పురుగులు, రాళ్లు ఉంటే వెంటనే తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని సూచించారు.

నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేయాలన్నారు.కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పీడిత జనబాంధవుడు జ్యోతిరావు పూలే ... దళితరత్న అయిత మల్లేష్



రాయపర్తి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి ) : మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ,మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిత దళిత రత్న మల్లేష్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని జన్మించిన తండ్రి గోవిందరావు పిష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి జ్యోతిరావు పూలే పేరు వచ్చిందని,అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబర్ 24న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల పొందడానికి సత్య సోదిక్ ఏర్పాటు చేశారు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్తగా ఉద్యమకారునిగా సంస్కరణ ఉద్యమం సామాజిక ప్రజాస్వామ్యం స్థాపించటం భారతదేశానికి ఎంతో గర్వకారణం అని గుర్తు చేశారు.మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే రచించిన మహత్తర గ్రంథం గులాంగిరి సమాజంలో ఆనాటి పరిపాలన విధానంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కంకణం కట్టుకున్నారు దీనికి అప్పటి సంఘసంస్కర్త విటల్ రావు కృష్ణాజి వందేకర్ మహాత్మ బిరుదు అంకితం చేశారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కంచర్ల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్ దళిత నాయకులు ఇల్లందుల భగవాన్, ఎంజెఎఫ్ మండల కోశాధికారి అయిత లక్ష్మణ్ సత్తుపల్లి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే కు నివాళులు.!



హనుమకొండ, నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే 34 వ వర్ధంతి సందర్భంగా ఎస్టీ ఎస్సీ జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మహాత్మా జ్యోతిబా పూలే గొప్ప సంస్కర్త అని,ఆయన సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వన్నాల కొనియాడారు.

# నేటి నుండే ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రారంభం

అశ్వరావుపేట ,నవంబర్28(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం లో 2023-24 ఆర్థిక సంవత్సరం లో ఉపాధి హామీ పథకం కు సంబందించి జరిగిన పనులు ఈరోజు నుండి గ్రామ పంచాయతీ లలో సామాజిక తనిఖీ ప్రారంభం అవుతుంది..2023-24 ఆర్థిక సంవత్సరం లో మొత్తం 818 పనులుకు గాను, 4,43,80,373/- వేతనాలు మరియు 32,32,330/- మెటీరియల్ మొత్తం 4,76,12,703/- ఖర్చు చేయడం జరిగింది.ఈ జరిగిన అన్ని పనులును సామాజిక తనిఖీ బృందం వారు గ్రామ పంచాయతీ లో ఉండి తనిఖీ చేస్తారు.దాని తో పాటుగా ఉపాధి హామీ పథకం కు సంబందించిన కూలీల హక్కులు, విధులు మీద మరియు చట్టం మీద అవగాహన కల్పిస్తారు అని దమ్మపేట ఎంపీడీవో తెలియజేశారు.

# ఎవరైనా దాతలు ఉంటే దయచేసి చెప్పండి అంటున్న పంచాయతీ కార్యదర్శి

**అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా సందేళ్ల రాంపురం పల్లె ప్రకృతి వనం..**

పినపాక నియోజకవర్గం ,నవంబర్28(వుదయం ప్రతినిధి): బూర్గంపహాడ్ మండలం ముసలిమడుగు గ్రామ పంచాయతీ సందేళ్ల రామాపురంలోఅస్తవ్యస్తంగా తయారైన పల్లె ప్రకృతి వనం, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా తయారైందని చెప్పడానికి నిలువెత్తు సాక్షాలు ఆ ప్రదేశాలను పరిశీలిస్తే తెలుస్తూ ఉంది.మందుబాబులకు అడ్డాగా సందేళ్ల రాంపురం పల్లె ప్రకృతి వనం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించినటువంటి పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం అస్తవ్యస్తంగా తయారై ఆ ప్రాంతాలకు సాధారణ ప్రజలు వెళ్లే పరిస్థితి లేని స్థితికి దిగజారిపోయాయి ప్రస్తుతం అయి మందుబాబులు సరదాగా మద్యం సేవిస్తూ ఆ ప్రాంతంలో గడపడానికి మాత్రమే అది పనికొస్తున్నాయి వినియోగంలో ఉన్నాయని చెప్పవచ్చు.లక్షలాది రూపాయలు వెచ్చించి ఆనాటి తెలంగాణ సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాల పరిస్థితి ప్రస్తుతం ఇలాగేనే కొనసాగుతుంది.అందులో భాగంగా ముసలమడుగు పంచాయతీకి చెందినటువంటి సందేళ్ళ రామపురంలో అటవీ ప్రాంతంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్మాణం చేశారు ఆనాడు అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ నర్సరీ కడియం నుండి మొక్కలు కొనుగోలు చేసి వాటిని పల్లె ప్రకృతి వనంలో నాటి సంరక్షించారు అది కేవలం మూడు నాలుగు ముచ్చట గాని మిగిలింది అని చెప్పవచ్చు అక్కడ లక్షల రూపాయలు ఖర్చు చేసి బోరు కూడా వేశారు కానీ ప్రస్తుతం బోరు పనిచేయటం లేదని ఎవరైనా దాతలు సహకరిస్తే వాటిని చేసి పల్లెప్రకృతంలో ఉన్నటువంటి మొక్కలకి సంరక్షించటానికి ఉపయోగిస్తామంటూ పంచాయతీ కార్యదర్శి చెప్పటం విడ్డూరంగా ఉంది.



ఎవరైనా ఉంటే దయచేసి చెప్పండి అంటూ ప్రశ్నించే వారికి అడుగుతున్న నేపథ్యం ఉంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలో సందెల రాంపురం వద్ద ప్రస్తుతం ఉన్నటువంటి ప్రకృతి వనం దీనస్థితిలో మొక్కలన్నీ ఎండిపోయి కొన్ని మృత్యువాత పడి మరికొన్ని పంపిణీకి ఏర్పాటు చేసిన మొక్కలు కూడా ఎండిపోయిన పరిస్థితి ప్రస్తుతం అక్కడ దర్శనమిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలివైనాక పల్లి ప్రకృతి వనాలు ను పట్టించుకున్న నాథుడే లేరని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం ఆనాడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రకృతి వనాలు నిర్మాణం చేశారు అవి ప్రస్తుతం నిరుపయోగంగా ఉండటంతో ప్రభుత్వ ధనం వృధా అయిందని ప్రస్తుతానికి అందరూ చెప్పుకుంటూ ఉన్నారు ఏదేమైనా పల్లి ప్రకృతి వనాల్లో మొక్కలు మృత్యువాత పడటం వాటిని సంరక్షించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్న మొక్కలనైన కాపాడుతూ ఆ ప్రాంతాలు అందరినీ ఆకట్టే విధంగా ఎప్పటికప్పుడు మొక్కలకు నీళ్లు పెట్టి ఆ ప్రాంతాలన్నీ కూడా శుభ్రంగా ఉంచి పిల్లలు పెద్దలు ఆ ప్రాంతాల్లో సంచరించేందుకు గ్రామపంచాయతీ చొరవ తీసుకొని పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను ఏర్పాటు చేస్తే మరల పల్లె ప్రకృతి వనాలు కొత్త రూపం దాల్చి మొక్కలు కూడా సంరక్షణలో ఉండే అవకాశాలు ఉంటాయని ఎంతోమంది ప్రముఖులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ యొక్క పల్లె ప్రకృతి వనాన్ని కాపాడాలని ఈ ప్రాంత వాసులు కోరుతూ ఉన్నారు.

# అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలేకు ఘనమైన నివాళి...


ఎల్కతుర్తి నవంబర్ 28(వుదయం ప్రతి నిది) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలతో పూలే చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించారు ఇంద్రసేనారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పిస్తూ విద్యపై మళ్లించి వెలుగులు నింపిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు ఇవే కాకుండా స్వేచ్ఛ సమానత్వం జ్ఞానం మూడు నమ్మకాల ఆచారాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్త్రీలకు విద్య పైపు మళ్ళించడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బలహీన వర్గాలకు జ్ఞానం అందించాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను మొదటగా బోధించిన తరువాత గ్రామ గ్రామాన తిరుగుతూ విద్య బోధన నేర్పిన తను ఆ ఫలాలే ఇప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో చీకటి నుండి చీల్చుకుంటూ వచ్చిన వెలుగుల వలె వెలుగుతున్నారని అన్నారు ఇలాంటి గొప్ప సంస్కరణలు చేసిన విద్యావేత్త ఉద్యమకారుడికి మరోసారి ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాజీ అధ్యక్షుడు సంతాజి ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్ బొల్లె పోగు రమేష్ బాబు మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ గోపాల్పూర్ ఉపసర్పంచ్ స్వేచ్ఛ దామెర మాజీ వార్డ్ మెంబెర్ రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు సాహూ, నితిన్, కోరే పున్నం చందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఫారం కోళ్లలో డేంజర్ బ్యాక్టీరియా : రాజపేట ఎన్ఐఎన్ సైంటిస్ట్ సంయుక్త కుమార్ రెడ్డి.

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 28 వుదయం ప్రతినిధి : ఫారం కోళ్లపై పరిశోధన చేసిన ఎన్ఐఎన్ సైంటిస్టు( సాంకేతికాధికారి ) నేరెళ్లపల్లి సంయుక్త కుమార్ రెడ్డి రాజపేటకు చెందిన వ్యక్తే. కోళ్ల ఫారాలలో పెంచే కోళ్లకు యాంటీబయాటిక్ అతి వినియోగంతో డేంజర్ బ్యాక్టీరియా వృద్ధి చెంది వాటిని తినే మనుషుల ప్రాణాలకే హాని జరుగుతుందని రాజపేట కు చెందిన ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్( సాంకేతికాధికారి ) నేరెళ్లపల్లి సంయుక్త కుమార్ రెడ్డి వివరించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో అమ్మే బాయిలర్ కోళ్లలో యాంటీ బయాటిక్స్ తట్టుకునే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతున్నట్లు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సైంటిస్ట్ సంయుక్త కుమార్ రెడ్డి చెప్పారు. ఫారం కోళ్లలో అవసరమున్న లేకున్నా యాంటీబయోటిక్స్ విచక్షణారహితంగా ఇవ్వడంతో వాటిలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎన్ఆర్) వృద్ధి చెందుతుందని నిర్ధారించారు.

ఇలాంటి చికెన్ సరిగ్గా ఉడికించకుండా తింటే మనుషుల్లో వృద్ధి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కోళ్ల రెట్టలను మరో సైంటిస్ట్ డాక్టర్ శోభి బేలేరి తో పలుమార్లు పరిశోధన చేస్తే ఈ విషయం బయటపడిందన్నారు. ఇట్టి ప్రమాదకరమైన బ్యాక్టీరియాను 95 శాతం నాశనం చేయాలంటే చికెన్ ను బాగా ఉడికించాలని సంయుక్త కుమార్ రెడ్డి చెప్పారు. రాజపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన సంయుక్త కుమార్ రెడ్డి ప్రస్తుతం రాజపేట మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. సైంటిస్ట్ (సాంకేతిక అధికారి) సంయుక్త కుమార్ రెడ్డి ని అభినందిస్తూ తమకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా రాజపేట మండల ప్రజలు తెలిపారు.



# విద్యార్థుల ఆత్మహత్య ఘటనల పైన న్యాయవిచారణ జరిపించాలి...

## : ఏబీవీపీ నాయకులు రేగోడు నాగేష్



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వుదయం ప్రతినిధి ),అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూకట్పల్లి విభాగ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంగా గురుకుల వసతి గృహాల్లో 38 సార్లు ఫుడ్ పాయిజన్ బారిన పడి వేలాది మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారుని, తదితర కారణాలతో దాదాపు 48 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి సరస్వతి నిలయాలు స్మశానవాటికల్ల దర్శనం ఇస్తుంటే కనీస బాధ్యత లేని రేవంత్ సర్కార్ నిమ్మకు నిరుఎత్తినట్టు ప్రవర్తించాడని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తూంది అని అన్నారు. ఒక బాధ్యత వహించాల్సిన మహిళా మంత్రి కొండా సురేఖ ఫుడ్ పాయిజన్ కి కారణం హాస్టల్ ఫుడ్ తినడం వల్ల జరగలేదు బైట ఫుడ్ వల్ల జరిగిందని అమాయక విద్యార్థుల పైన నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం పాఠశాల నుండి బాసర ఐఐటీ వరకు అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులు రోజుకు ఒకరు పిట్టల రాలిపోతున్న ప్రభుత్వం కనీసం విచారణ చెప్పటని కారణంగా మరిన్ని చావులకు దారితీస్తున్నాయని ముమ్మటకి ఇవి ప్రభుత్వ హత్యలే అని మండి పడ్డారు. ఉన్న వసతి గృహాలో మౌలిక వసతులు కల్పించలేని అసమర్థ ప్రభుత్వం కొత్తగా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంభిస్తాం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు జరుతున్న అన్యాయాలపైన న్యాయవిచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి, వాసతి గృహాల పక్క భవనాలు నిర్మించాలి, ఫుడ్ కాంట్రాక్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యత వహించి ప్రభుత్వమే నాణ్యత కలిగిన సరుకులను అందిచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని లేని యోడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మృత్యుంజయ, నాగేంద్ర, వివేక్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు, అనాధలకు,వృద్ధులకు,చలికోట్ల వితరణ....



భద్రాచలం నియోజకవర్గం,నవంబర్28(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి కార్యాలయం నందు బడుగు బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా చలికోట్ల అప్పన్న దాసు బాబు సహకారంతో సంస్థ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వికలాంగులకు, బాధలకు వృద్ధులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, భారత నాస్తిక సమాజం అధ్యక్షులు జిడి సారయ్య, సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్ లు మాట్లాడుతూ.... వేల సంవత్సరాల కట్టుబాట్లని, సాంప్రదాయపు మూడసంకెలని తెంచి చీకటి నిండిన ప్రజల జీవితాల్లో విద్యా జ్యోతిని వెలిగించిన జీవితం మనందరికీ ఆదర్శమని, స్త్రీలని బంధించి పెట్టిన వంటింటి జైలు గోడల్ని బద్దలు కొట్టి మనిషికి మనిషికి మధ్య మానవత విలువల్ని నాటి తన జీవితమంతా బహుజన బతుకుల కోసం ఖర్చు చేసి గులాంగిరిని అణిచివేసిన మహాత్ముడు పూలే అన్నారు. విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానీయుడి 134 వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు కోట ప్రభాకర్, మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, అర్జున్, అప్పారావు, రాణి, రమాదేవి, కుమార్,సామాజిక ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియర్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రాగం నిర్మలానందం,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకిరామ్, రామకృష్ణ, శ్రీనివాస్ వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్నం భోజనం కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్




దమ్మపేట ,నవంబర్28(వుదయం ప్రతినిధి): మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయలు వేతనం పెంచాలని మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్లు మెనూ ఛార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈవో లక్ష్మి కు అందజేశారు.

ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన వాగ్దానం పదివేల రూపాయలు పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వానికి టైం సరిపోలేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి ఎదురు పెట్టుబడి పెట్టి వంట ఏజెన్సీలు నిర్వహిస్తున్నప్పటికీ నాలుగు నెలలు ఐదు నెలలు బిల్లులు వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతో ఇంతో గౌరవ వేతనం పెంచినప్పటికీ కేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం ఒక పైసా ఈ 11 సంవత్సరాలు కాలంలో పెంచలేదని మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వ శతశుద్ధి అర్థమవుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా పప్పు బంగాళదుంపలు నూనెలు రేట్లు విపరీతంగా పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల పై మోయలేని భారం మోడీ ప్రభుత్వం మోపిందని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా నిర్ణయాలు తీసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని ,మధ్యాహ్నం కార్మికులకు సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వేతనం ప్రభుత్వాలు ఇస్తున్నాయని మిగతా రెండు నెలలకు కూడా వేతనాలు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు తగ్గట్లు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గుడ్లకు గ్యాస్కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి కుమారి ఈశ్వరమ్మ సత్యవతి శ్రీదేవి కృష్ణవేణి వెంకటమ్మ మంగ సుగుణ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే శరణమయ్యప్ప అంటూ కదలిన బాసర స్వాములు.

## నవిపేట అయ్యప్ప స్వామి ఆలయం వరకు బాసర అయ్యప్ప స్వాముల పాదయాత్ర



బాసర నవంబర్ 28 ( వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా బాసర మండలంలోని అయ్యప్ప స్వాములు నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి గురువారం అయ్యప్ప స్వాములు పాదయాత్రగా బయలుదేరారు. బాసర అయ్యప్ప సేవా సమితి కమిటీ అయ్యప్ప భక్తులతో పాటు,గురు స్వామి కిష్టా గౌడ్,కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యులు,అన్నదాన శాశ్వత ట్రస్ట్ సభ్యులు. జంగం రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 15 కిలోమీటర్లు పాదయాత్రగా బయలుదేరి అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు..

# ఆపదలో ఉన్నవారికి ఆపద్బంధువు సీఎం సహాయనిధి...

## : బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్




కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వుదయం ప్రతినిధి ),చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 23 లక్షల రూపాయల విలువగల 61 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఎన్ఎంసి బిఅర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతున్నదని, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరిష్, ఎన్ఎంసి కార్పొరేటర్ గాజుల సుజాత, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, ఎత్తరి మారయ్య, అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, ఇస్మాయిల్, మహేష్, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ నవంబర్ 28 (వు ద యం ప్రతినిధి )మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన షావుకా రామచంద్రయ్య కుటుంబాన్ని గురు వారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబానిపరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పరామర్శించి ఓదార్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. పుట్టా యాదయ్య, తుంగ శ్రీను , పాల్గొన్నారు

# అయ్యప్ప మహా పడిపూజ పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి ) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని శ్రీ ఆదినారాయణ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా పడిపూజలో నర్సాపూర్ శాసనసభ్యులు సునిత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, ,శెట్టి శివరాజు, నాయికోటి రాజేష్, శ్రీశైలం, జైపాల్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించాలి.



కోదాడ టౌన్ నవంబర్ 28(వుదయం) సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత సాధించాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంతమొందించాలంటే విద్యే ఏకైక మార్గమని నమ్మి బడుగు బలహీన వర్గాల విద్య కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు పూలే అని వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ, పెండెం వెంకటేశ్వర్లు,పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్,వీరారెడ్డి, అశోక్,ఆలేటి సత్యనారాయణ, నెమ్మది దేవమని, శంకర్,సంజీవ్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి.





పరకాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): సామాజిక సేవకులు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతినీ పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పూలే దంపతులు అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. అణగారిన ప్రజానీకానికి మరియు నిరుపేద నిస్సహాయ రోగులకు ఎనలేని సేవలు చేశారని అన్నారు.

పాఠశాలఉపాధ్యాయురాళ్ళు సుచరిత అరుణ బాగ్యమ్మ కవిత లు మాట్లాడుతూ జ్యోతీ రావ్ పూలే సావిత్రీ బాయి పూలే దంపతులు ముఖ్యంగా నాటి అనాగరిక కాలంలో స్త్రీల కు మొట్ట మొదట పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తలు పూలే దంపతులు అన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి అన్నీ వర్గాల అభివృద్ధి కి నాడు వారు కృషి చేయడం మూలంగానే నేడూ అన్నీ వర్గాల ప్రజలు అన్నీ రంగాల్లో ముందుకు పోతున్నారని టీచర్లు అన్నారు. పూలే దంపతుల స్ఫూర్తి తో ప్రజా సంక్షేమ వేదిక ఆద్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజా సంక్షేమ వేదిక నాయకులు శనిగరపు శ్రీనివాస్ అన్నారు. పూలే దంపతులు ను ఆదర్శంగా తీసుకోవాలి అని విద్యార్థి దశ నుండే సామాజిక సేవా అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రజా సంక్షేమ వేదిక ఆద్వర్యంలో లో ఉచితంగా పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని జ్యోతి రావ్ పూలే గారి చిత్ర పాఠానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు.

# నేడు జరిగే దీక్షా దివాస్ ను విజయవంతం చేద్దాం..

## తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.



పరకాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో అలనాడు నవంబర్ 29న కెసిఆర్ దీక్షను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుటలో రాష్ట్రం కోసం పోరాడినటువంటి ప్రతి ఒక్కరూ దీక్షా దివాస్ లో భాగస్వాములు కావాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన విద్యార్థులు, ఉద్యమకారులు,ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, లాయర్లు,వైద్యులు,వివిధ సంఘాల వారు భాగస్వాములు కావాలని ఉద్యమకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2001 నుండి కేసీఆర్ వెంట నడిచానని, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో...అనే నినాదంతో నవంబర్ 29న దీక్షను చేపట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమం కోసం ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ దీక్షా దివాస్ ను ఘనంగా నిర్వహించుకోవాలని,అందులో అందరు భాగస్వాములు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా, పది సంవత్సరాల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ చరిత్రను ఎవరు రూపుమాపలేరని అన్నారు. భవిష్యత్ తరాలకు కేసీఆర్ చరిత్రను,తెలంగాణ ఉద్యమ ఘట్టాలను తెలిపేందుకు నేడు జరిగే దీక్ష దివాసులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అందరికి ఒకటే రుల్ అంటున్న చైర్మన్ మాధవ శంకర్.

**సాధారణ భక్తునిగా ఆలయ కమిటీ చైర్మన్ అయ్యప్ప మాలధారణ.**

**దేవాలయ అభివృద్ధి కోసం మాలాధారణ రుసుము చెల్లింపు ఆలయ చైర్మన్ మాధవ్ శంకర్ గుప్తా.**

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 28.నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలాధారణ తీసుకునే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. దేవాలయ అభివృద్ధి కోసం మాలధారణ చేసుకుని భక్తుల నుండి టోకెన్ ఆనవాయితీ ఈ దేవాలయంలో కొనసాగుతున్నది. కాగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా బుధవారం దేవాలయంలో అయ్యప్ప మాలధారణ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ ట్రస్ట్ చైర్మన్ అయినప్పటికీ ఒక సాధారణ భక్తునిగా రుసుము చెల్లించి మాలాధారణ అయ్యప్ప దీక్ష తీసుకోవడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మాలధారణ చేయగా ఆలయ గురుస్వాములు బొట్ల నాగరాజు, రాయసాబ్, సంజీవ రావు, శ్రీనివాస్ గౌడ్, మల్యాల వినయ్ కుమార్ గుప్తా లు అభినందించారు.





# దిక్షా దివస్ సభను విజయవంతం చేయాలి.

## మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్




రాయపర్తి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): వరంగల్ నాని గార్డెన్స్ లో వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ సభను విజయవంతం చేయాలని మునావత్ నరసింహ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మూనవత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతోబిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్రు నాయక్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చేస్తున్న సర్వే ను నిలిపివేయాలి



కాసిపేట నవంబర్ 28 (వుదయం విలేకరి) ఏజెన్సీ ప్రాంతమైన రొట్టెపల్లి గ్రామ పంచాయతీ లోనీ భూములను గుట్ట బోరు లను ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ శాఖకు ఇచ్చుటకు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ వారు చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని కోరుతూ గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన రొట్టెపల్లి గ్రామస్తులు ఆదివాసి నాయకులు దేవాపూర్ కంపెనీవారు నాల్గవ ప్లాంట్ ఏర్పాటు కొరకు గట్రాపల్లి ప్రాంతంలోని అటవీశాఖ కు చెందిన భూమిని తీసుకొని బదులుగా ఎలాంటి సంబంధం లేని ప్రాంతమైన రొట్టెపల్లి ప్రాంత గుట్ట బోరు భూమిని ఇచ్చేందుకు దొంగ చాటున ఏజెన్సీ ప్రాంత హక్కులు పీసా యాక్ట్ 1/70 గ్రామ సభలను కాల రాస్తూ ఇలాంటి అనుమతులు లేకుండా ఆ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అటవీ శాఖకు ఈ భూములు ఇచ్చినట్లయితే ఆ ప్రాంత ప్రజల జీవన భృతి కి రాబోవు రోజులలో చాలా పెద్ద సమస్యలు ఏర్పాటు తాయని కాబట్టి కంపెనీ గురించి ఆలోచించకుండా ప్రజల గురించి ఆలోచించి ఏజెన్సీ ప్రాంతా హక్కులను కాపాడుతూ ఇలాంటి అనుమతులు జారీ చేయకుండా ఆ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇవ్వకుండా ఆపివేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు కంపెనీ చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని లేనియెడల ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను రాస్తారోకోలు చేస్తామని తెలియజేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో తమ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పెంద్రం హన్మంతు ఆడ జంగు కొమ్ముల బాపు వెడ్మా కిషన్ కోవ గణపతి కుర్సెంగ తిరుపతి చిక్రం రాందాస్ రెడ్డి లక్ష్మణ్ సిడం శంకర్ కుంరం భగవంత్ రావ్ టేకం భీము పాల్గొన్నారు

# రహదారిపై సంత... రాకపోకలకు చింత

### కనీస సదుపాయాలు లేక రోడ్లపైనే విక్రయాలు
### రహదారిపై నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యతో సతమతం
### ఇబ్బంది పడుతున్న ప్రజలు, వ్యాపారస్తులు
### పట్టించుకోని అధికారులు



లక్షెట్టిపేట నవంబర్ 28: ( వుదయం ప్రతినిధి) :- మున్సిపాలిటీలోని 63వ జాతీయ రహదారిపై ప్రతి గురువారం, ఊత్కూర్ చౌరస్తా వద్ద వార సంత జరుగుతోంది. రోడ్డుకు ఇరు వైపుల వ్యాపార, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రోడ్లపై నిలబడి వినియోగదారులు బేరసారాలు ఆడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ వారసంత ఏర్పాటు ప్రమాదకరమైనదని వాహనదారులు చెబుతున్నా.. అధికారులు, పాలకవర్గ ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారుతోంది. గతంలో ఊత్కూర్ చౌరస్తా వద్ద ఓ టిప్పర్ అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెల్లగా రోడ్డు పక్కన నిలుచున్న ముగ్గురు ప్రయాణికులు మృతిచెందారు. ఎప్పుడు రద్దీగా ఉండే చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై వారసంత ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. లక్షెట్టిపేట నుంచి మంచిర్యాలకు జాతీయ రహదారి గుండా ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. ఇబ్బంది లేని ప్రదేశాలను గుర్తించి సంతను ఏర్పాటు చేయాలని,ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# జన్నారంలో పూలే వర్ధంతి వేడుకలు



జన్నారం,నవంబర్ 28(వుదయం విలేకరి) మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి ని మండల బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి చేసినారని భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు మహాత్మా జ్యోతి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ , ముదిరాజ్ సంఘం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి



వర్ధన్నపేట నవంబర్ 28 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, మాస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దపాక రవీందర్ హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని అన్నారు సత్యశోధన సమాజ్ ద్వారా బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించిన మహానీయుడు పూలే అని మహిళలకు వితంతువులకు సామాజిక విప్లవాల ద్వారా స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి సీనియర్ నాయకులు బిర్రు కుమారస్వామి, యూత్ నాయకులు రమేష్ ప్రశాంత్ సురేష్ శ్రీనివాస్ లక్ష్మీ కళ్యాణి తదితర నాయకులు పాల్గొన్నారు.


# జన్నారంలో పూలే వర్ధంతి వేడుకలు



జన్నారం,నవంబర్ 28(వుదయం విలేకరి) మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి ని మండల బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి చేసినారని భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు మహాత్మా జ్యోతి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య,
మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ , ముదిరాజ్ సంఘం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.


# డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి) :సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదులో భాగంగా ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేసిన అన్ని వివరాలను సమగ్రంగా ఉన్నాయా లేదా అని సరిచూసుకున్న తర్వాతనే ఫైనల్ సబ్మిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్న విట్స్ కళాశాలలో సర్వే వివరాల నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ల సహకారంతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను నమోదు చేస్తుండగా వాటి వివరాలను అధికారులను, ఎన్యుమరేటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సూపర్వైజర్లు ప్రతిరోజు ఆయా మండలాలకు సంబంధించిన సర్వే పత్రాలను డేటా ఎంట్రీ సెంటర్ కు తీసుకువచ్చి నమోదు చేసిన అనంతరం తిరిగి ఆయా మండలాలకు చెందిన మండల పరిషత్ కార్యాలయాల్లో పకడ్బందీగా భద్రపరచాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీకి సంబంధించి సర్వే వివరాలను పరకాల పట్టణంలో నమోదు చేస్తున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులు అని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, ఫణి చంద్ర,

ఎంపీవోలు, ఎంపీఎస్వోలు, ఎన్యుమరైటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై యాక్టింగ్ జీఎం బి. రవీందర్ ను కలసిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)కేజీఎం ఏరియా కార్మికులు ఎదురుకుంటున్న ఈ క్రింది సమస్యలను వైస్ ప్రెసిడెంట్ రజాక్ యాక్టింగ్ జీఎం బి. రవీందర్ దృష్టికి తీసుకురావడం జరిగినది. వీకే 5 లో ప్రతి రెండు సంవత్సరాలకు ఇచ్చే చలి కోట్లు సరిపడినంత ఏరియా స్టోర్ నుండి పంపించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులను ఎదురుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాకు ఎంత స్టాక్ పంపించాలో అంత స్టాక్ ను పంపించే ఏర్పాటు చేయమని జీఎం ను కోరడం జరిగినది. అదేవిదంగా కోయగూడెం నుండి ఆర్ సి హెచ్ పి కి బొగ్గు లోడింగ్ వచ్చే టిప్పర్లను 5ఇంక్లైన్ రోడ్ నుండి కాకుండా వేరే రూట్ కు డైవర్ట్ చేయడానికి తగిన ఏర్పాటు చేయాలనీ , ఏరియాలో ఉన్న కార్మిక సమస్యలపై యాక్టింగ్ జీఎం తో మాట్లాడటం జరిగింది. అదేవిదంగా కార్మికుడు కారుణ్య నియామకం ద్వారా అన్ఫిట్ అయి కొడుకుకి డిపెండెంట్ ఉద్యోగానికి ఇంటర్వ్యూ కు వెళ్తే పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ తెస్తే ఇంటర్వ్యూ చేస్తామని అధికారులు చెపుతున్నారు. పది చదవని వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఐ ఎన్ టీ యు సి సెక్రటరి జనరల్ జానక్ ప్రసాద్ గారు ఆ సర్ క్యూలర్ ను రద్దు చేయాలనీ సి అండ్ ఎండీ కు మెమోరాండం ఇవ్వడం జరిగినది, అని తెలపడం జరిగింది.

# మరో మూడు రోజులు తమిళనాడు భారీ వర్షాలు

చెన్నై: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తమిళనాడు తీర ప్రాంతాల్లో ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈరోజు చెన్నైతో సహా వివిధ తీరప్రాంత జిల్లాలకు భారీ నుండి అతి భారీ తీవ్రతతో కూడిన వర్షపాతాన్ని సూచించే ఆరెంజ్, పసుపు హెచ్చరికలను జారీ చేసింది. డలూరు, మైలదుత్తురై జిల్లాల్లో గురువారం ఉదయం 8.30 గంటల వరకు 24.4 సెం.మీ కంటే ఎక్కువ తీవ్ర వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాంచీపురం, కడలూరు, చెంగల్పట్టు, విల్లుపురం, పుదుచ్చేరిలలో 24 సెంటీమీటర్ల వరకు తీవ్ర వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, రాణిపేట, తిరువారూరు, నాగపట్నం సహా మరో పన్నెండు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఈరోజు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ తీర ప్రాంతాలలో గంటకు 65 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నవంబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకు తమిళనాడు కోస్తా ప్రాంతం, ఉత్తర ప్రాంతంలో ఇదే విధమైన వర్షపాతం ఉంటుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో ఆల్ ఇండియా లెవల్ లో సత్తా చాటిన గాజుల సుకన్య శ్రీనివాస్



నకిరేకల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి):ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) ఆదేశానుసారం,ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు %డ%ని నిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆశీస్సులతో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలో టాప్ 10 లో నిలిచిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ %డ%నకిరేకల్ పట్టణ నాలుగోవ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి : ఎంఈఓ




మెదక్, ( 2024 నవంబర్ 28 వుదయం ప్రతినిధి : గురువారం నిజాంపేట మండల కేంద్రంలో మండల విద్యాధికారి సాంగని. యాదగిరి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ... జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిడ్ డే మీల్స్ ను 12 గంటలకు ఉపాధ్యాయులు స్వీకరించిన తర్వాత 12 గంటల 30 నిమిషాలకు విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల, జై మాధవి దేవి, సంఘ సేవకులు నరేందర్ రెడ్డి, సి ఆర్ పి రాజు, వివిధ పాఠశాలల వంటవారు పాల్గొన్నారు.

# సీనియర్ మహిళా జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక...



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వుదయం ప్రతినిధి ),మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజిగిరి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీనియర్ మహిళా జట్ల ఎంపిక కాసాని అకాడమీ బాచుపల్లి లో 29/11/2024 రోజున మధ్యాహ్నం 2.00 గంటలకు ఎంపిక పోటీలు జరుగుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలో పాల్గొనదలిచినవారు మహిళా కబడ్డీ క్రీడాకారులు 75 కేజీల లోపు వారు తమ ఆధార్ కార్డుతో 29/11/2024 శుక్రవారం 2 గంటల లోపు హాజరు కావాలని తెలిపారు. వివరాల కొరకు షకీల్ సయ్యద్ ఫోన్ నె.7396749998 కు సంప్రదించాలని, ఎంపికైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా జట్టు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో 07/12/24, నుండి 10/12/24 వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళా అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలో జిల్లా మహిళా జట్టు పాల్గొంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కబడ్డీ క్రీడాకారులు ఎంపిక పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబర్చి పోటీలో గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందచేత



జగిత్యాల రూరల్ నవంబర్ 29(వుదయం విలేకరి):జగిత్యాల రూరల్ మండలంలోని బాలపెల్లి గ్రామానికి చెందిన మెడపట్ల అంజలి కొద్ది రోజులుగా మెదడులో గడ్డ వల్ల అనారోగ్యంతో బాధపడుతుండగా ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఆ నిరుపేద కుటుంబం ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తుండగా స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల విలువగల ఎల్ఓసి ని అంజలి భర్త పోచయ్య కు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందచేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు,కార్యకర్తలు గుంటి రవి,బొక్కల గంగారెడ్డి,మెడపట్ల నర్సయ్య, గంగారాజం,తిరుపతి,మల్లేష్, మహేష్,శశి,సురేష్,గంగాధర్, శంకర్,గణేష్ లతో పాటు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీ పథకాల పై గద్వాల సారధి ప్రభుత్వ కళాకారుల ఆట పాట

-అలంపూర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)



కళా బృందంచే ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం, షాబాద్ గ్రామాలు పర్యటించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలు గురించి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నది. ఇందులో ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వి.ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫుద్దీన్ సారథ్యంలో ఇటిక్యాల మండలం తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ నందిని, ఆర్ ఐ బీమ్ సేన్ రావు అధ్యర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు రాహుల్ అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50000 ఉ ద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు భూపతి, రమదేవి, హజ్రత్, కృష్ణ స్వామి, కవిత, కేశవులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు:

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 28 వుదయం ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తీక మాసం పర్వదినం పునస్కరించుకొని ఆలయంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం చే సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ఆలయాల్లో వ్రతాలు ఆచరించడం వల్ల పుణ్యఫలం అని ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు తెలిపారు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతకల్పం గురించి భక్తులకు రమ్య మనోహరంగా వివరిస్తూ శ్రీ స్వామి వారి వ్రతం చేయడం వల్ల కలిగే శుభ ఫలితాలను ఈ స్వామివారి ఐదు కథలను భక్తులకు తెలియపరుస్తు ఈ స్వామివారి లీలలను భక్తులకు తెలిపారు భక్తులు శ్రీ స్వామి వారి కథను శ్రావణం చేస్తూ భక్తి పారవశ్యంలో మమేకమై శ్రీమన్నారాయణ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగుంది, శ్రీ అయ్యప్ప మాలధారణ స్వాములు ఉసిరి చెట్టు వద్ద



దీపారాధన చేసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర భజరమండలి భక్త బృందం చే సామూహిక కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప మాలధారణ స్వాములు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెలవారి పెంక్షన్ పెంపును వెంటనే అమలు చెయ్యాలి




నిర్ణయం తీసుకోలేదని అన్నారు. గత బిఆర్ఎస్. ప్రభుత్వం వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, బోధకాలు బాధితులు, డయోలసిస్, పెషేంట్ లకు నెలకు రూ 2116 ల చొప్పున ప్రతినెలా అందించిందని, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెంక్షన్లను నాలుగు వేలకు

యాదాద్రి భువనగిరి /నవంబర్ 28 వుదయం పతినిధి :- మోత్కూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం రోజున సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పానుగుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.... గత ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, వివిధ వర్గాల పెంక్షన్లలను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పదకొండు నెలలు గడచినా, ఇప్పటి వరకు పెంక్షన్ల పెంపు విషయంలో ఎలాంటి పెంచుతామని హామీ ఇచ్చి, దివ్యాంగులకు 6 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని, కాని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా, పెంక్షన్ గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించ్చారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం పెంక్షన్ లను పెంచి, ఆశగా ఎదిరి చూస్తున్న లబ్ది దారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పులిపలుపుల మల్లేశం, మామిడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్వి పోరాటాలను ఆపలేరు

-బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య

గద్వాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఇది రాష్ట్రానికి సిగ్గుచేటని బిఆర్ఎస్వీ కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన తెలిపారు.




ఈ సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యకృత్యంగా జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్ సంఘటనలపై బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించడం దీనికి సంకేతమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల సంక్షేమంపై, విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి ఉంటే మాగనూరు పాయిజన్ ఘటన మూడోసారి పునరావృతం అవడం అంటే ప్రభుత్వ నిర్లక్ష్యమేనని, అలాగే వాంకిడి గురుకుల పాఠశాలకు చెందిన శైలజ అనే అమ్మాయి వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ముమ్మటికి ప్రభుత్వ హత్యనని, అధికారం లోకి వచ్చిన 11 నెలల్లోనే సేమ్ రేవంత్ రెడ్డి 48 మంది విద్యార్థుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలల వ్యవస్థలపైన, విద్యార్థుల సమస్యలపైన నిత్యం పోరాడే బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్ అప్రజాస్వామికమనీ అన్నారు. ఈ ప్రజాస్వామిక అరెస్టును నాంపల్లి కోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి బెయిల్ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు, ఖాజావలి, మాధవ్, బీఆర్ఎస్వి పీజీ సెంటర్ అధ్యక్షులు ఓంకార్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నమోదు ప్రక్రియను పరిశీలించిన డిఆర్డిఏ పిడి కిషన్



జన్నారం,నవంబర్ 28(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్లైన్ నమోదు ప్రక్రియను మంచిర్యాల డిఆర్డిఏ పిడి కిషన్ పరిశీలించారు.గురువారం ఆయన జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్వే ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జన్నారం ఎంపీఓ జలంధర్,పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శుభ్రమైన భోజనం అందించాలి: పెసరు లింగారెడ్డి.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 28 వుదయం ప్రతినిధి: విద్యార్థులకు శుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండలం లోని నెమిల ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. వంట సరుకులను పరిశు భ్ర మైన పాత్రలలో నిల్వ చేసుకోవాలని, వంటగది పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలనీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ , ఉపాధ్యాయులు మమత, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకురాలు సుజాత,రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

-నవంబర్ 28 అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం గ్రామంలో అయ్యప్ప మహోత్సవ పాల్గొని ప్రత్యేక పూజలు అశ్వారావుపేట మాజీ వెంకటేశ్వర్లు ఈ మాట్లాడుతూ.. 41 దీక్షాతో పూజలు బయల్దేరిన స్వాములకు కృప వల్ల వారి ఉండి అయ్యప్ప దర్శన కలగాలని అందరూ



జిల్లా పార్కలగండి స్వాముల ఇరుముడి కార్యక్రమములో నిర్వహించిన ఎమ్మెల్యే తాటి సందర్భంగా ఆయన రోజులు కటారో నిర్వహించి శబరికి ఆ అయ్యప్ప దయ ప్రయాణంలో తోడు భాగ్యం మంచిగా కూడా ప్రయాణంలో ఆ మణికంఠ నామము,భజనాలతో స్మరించుకుంటు వెళ్లాలని కోరుకున్నారు. అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మర్యాదపూర్వకంగా ఎస్పీ ని కలిసిన డివిఎస్పీ

జగిత్యాల జిల్లా నవంబర్ 28 ( జగిత్యాల డీఎస్పీ గా స్వీకరించిన గురువారం జిల్లా కార్యాలయంలో పూర్వకంగా ఎస్పీ



ప్రతినిధి. వుదయం ):: డిని ఆర్బీ బాధ్యతలు సురేంష్ పోలీస్ ప్రధాన మర్యాద అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ డివిఎస్పీ సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టులపై బెదిరింపులకు దిగితే ఉద్యమిస్తాం

-ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు

-జర్నలిస్టులపై బెదిరింపులకు దిగిన డీఈఓపై చర్యలు తీసుకోవాలి...

కోదాడ టౌన్ నవంబర్ పత్రిక స్వేచ్ఛను ప్రవర్తిస్తున్నారని, ప్రజలకు ఉండాల్సిన అధికారుల జర్నలిస్టులపై మాటల సమంజసం కాదని మీడియా అధ్యక్షులు



28(వుదయం) హరించేలా అధికారులు జవాబు దారి తనంగా పనితీరును ప్రశ్నిస్తున్న దాడికి దిగడం కోదాడ ఎలక్ట్రానిక్ పడిశాల రఘు అన్నారు.సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిని కె. అశోక్ కుమారును సస్పెండ్ చేయాలని గురువారం ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల,పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ దురుసుగా పవర్తిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ప్రభుత్వ విద్యను భ్రష్టు పట్టిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయులను గాలికి వదిలేసి, తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ, అవినీతి అక్రమాలకు

## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించాలి



జన్నారం,నవంబర్ 28(వుదయం విలేకరి) మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ కోరారు. జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని జన్నారం మండల కేంద్రంలో గురువారం ఉదయం అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘాల నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరం ముగిసేలోపు తీసుకోవాల్సిన పెట్టుబడి నిర్ణయాలు

మనం త్వరలోనే 2024 సంవత్సరం ముగించనున్నాము, గడిచిన సంవత్సరాన్ని సమీక్షించటానికి ఇది సమయం. ఈ సంవత్సరం మనం తీసుకున్న చర్యల నుండి మన భవిష్యత్తు కూడా ప్రయోజనం పొందేలా చూసుకోవాల్సిన తరుణమిది. ఇది మన ఆర్థిక నిర్ణయాలకు, మన వ్యక్తిగత విషయాలకు కూడా వర్తిస్తుంది. కొత్త సంవత్సరంలో అడుగు పెట్టడం వేడుకల సమయమే, కానీ ఇది కొత్త తీర్మానాలకు కూడా సమయం. ఇది మన ఆర్థిక ప్రణాళికను సమీక్షించడానికి కూడా ఒక ముఖ్యమైన చెక్‌పాయింట్ గా నిలుస్తుంది. అయితే, మార్కెట్లో చాలా పెట్టుబడి ఎంపికలు అందుబాటులో ఉన్నందున, ఎక్కడ ప్రారంభించాలో మరియు ఎక్కడ పెట్టుబడి పెట్టాలో నిర్ణయించడం కొన్నిసార్లు కష్టం. కాబట్టి మీరు తెలివైన, సంవత్సరాంతపు ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో మీకు సహాయపడటానికి మేము దశల వారీ మార్గదర్శినిని రూపొందించాము.

పాలసీ బజార్ డాట్ కామ్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వివేక్ జైన్ మాట్లాడుతూ "చాలా మంది భారతీయులు పెట్టుబడి నిర్ణయాలను తీసుకోవడానికి ముఖ్యమైన అంశాలలో ఒకటి పన్ను ప్రణాళిక. ఈ అవకాశం కోల్పోతే మరియు మీరు చెల్లించాల్సిన దానికంటే చాలా ఎక్కువ పన్నులు చెల్లించాల్సి రావచ్చు. మీ పదవీ విరమణ సంవత్సరాలలో మీరు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండేలా తగిన కార్పస్‌ను సృష్టించడం కీలకం . అత్యవసర పరిస్థితుల్లో కూడా మీ ఆర్థిక ప్రణాళికలు ఎప్పటికీ పట్టాలు తప్పవని నిర్ధారించుకోవడానికి కొన్ని పెట్టుబడి అవసరాలు ఉన్నాయి.." అని అన్నారు.

టర్మ్ ఇన్సూరెన్స్ అన్ని ఆర్థిక ప్రణాళికలకు పునాదిగా పరిగణించబడుతుంది. ఈ ప్లాన్‌లు సెక్షన్ 80%జ% కింద చెల్లించిన ప్రీమియంలకు రూ. 150,000 వరకు పన్ను ప్రయోజనాన్ని అందిస్తాయి. మీకు లైఫ్ కవర్ అందించే ఇతర రకాల బీమా ప్లాన్‌లు ఉన్నప్పటికీ, టర్మ్ ఇన్సూరెన్స్‌ను ఎంచుకోవడం మర్చిపోవద్దు.

మీరు ఎటువంటి రిస్క్ లేని పెట్టుబడుల కోసం చూస్తున్నట్లయితే, గ్యారెంటీ రిటర్న్ ప్లాన్‌లు గొప్ప ఎంపికగా నిలుస్తాయి. మీరు ఎక్కువ రిస్క్‌లను తీసుకోవడానికి సిద్ధంగా ఉంటే, యులిప్‌లు లేదా యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు అనువైనవి. మీ జీవిత లక్ష్యం పదవీ విరమణ అయితే, పదవీ విరమణ కార్పస్‌ను నిర్మించడానికి వినూత్న సాధనంగా ఉ ద్భవించిన యులిప్ పెన్షన్ ప్లాన్‌లు ఉన్నాయి.

సంవత్సరాంతం అనేది కేవలం సింబాలిక్ మైలురాయి మాత్రమే కాదు, పన్ను ఆదా చేసే పెట్టుబడులు పెట్టడానికి మరియు మీ ఆర్థిక పోర్ట్‌ఫోలియో ట్రాక్‌లో ఉందని నిర్ధారించుకోవడానికి ఆచరణాత్మక గడువు. చివరి నిమిషం వరకు వేచి ఉండటం వల్ల హడావిడి నిర్ణయాలకు దారి తీయవచ్చు. కాబట్టి నిర్ణయం వేగంగా తీసుకొండి.

# డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు

-గద్వాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 వైఫల్యాలపై డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భాజపా జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డికె.బంగ్లాలలో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హయారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫలాలు చార్జిషీట్ తో పాటు ప్రెస్ మీట్ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. 2వ తేదీన గద్వాల నియోజకవర్గంలో బైక్ ర్యాలీ, 3వ తేది అల్లంపూర్ నియోజకవర్గం బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. 4వ తేదీన జిల్లా లో అన్ని మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగాడుతూ చార్జిషీట్ నమోదు చేయాలని అన్నారు. 5 వ తేదీన అల్లంపూర్ నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ ఉంటుందని, డిసెంబర్ 7 వ తేదీన గద్వాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ విద్యా సాగర్ రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు డికె .స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, బలిగేర శివా రెడ్డి, కెకె రెడ్డి, రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి సీనియర్ నాయకులు నాగేశ్వర రెడ్డి, రాజశేఖర్ శర్మ, మధుసూదన్ రావ్, నాగ మల్లయ్య తదితరులు ఉ న్నారు..

# శిశు మరణాలపై సమీక్షా సమావేశం



సిబ్బందికి తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రిజ్వానా తన్వీర్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో శిశువులు ఎవరైనా డయేరియా, నిమోనియా (తీవ్రమైన దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం,పక్కటెముకలు ఎగరవేయడం, జ్వరము ఎక్కువగా ఉండటం) వ్యాధితో బాధపడుతూ

గద్వాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప అధ్యక్షతన గురువారం 'శిశు మరణాలపై సమీక్షా సమావేశం' నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డీఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో శిశు మరణాలు జరగకుండా ఉండాలంటే వైద్య సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, శిశువులకు అన్ని రకాల వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలని, పుట్టిన శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారము ఇస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తాగించాలని తెలిపారు. పిల్లలను చలికాలంలో వెచ్చగా ఉన్ని వస్త్రంతో కప్పి ఉంచాలి. ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అదేవిధంగా బాలింతకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని వైద్య ఉంటే అటువంటి శిశువులను సాధ్యమైనంత తొందరగా జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, తల్లిపాల గురించి, అనుబంధ ఆహారం గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తల్లితండ్రుల పోషణ గురించి, ఓఆర్ఎస్ ద్రావణం గురించి, జింక్ మాత్రల గురించి, ఐ. ఎఫ్ .ఏ. సిరప్ గురించి, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య, జిల్లా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ నాగార్జున, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు ఎమ్ఎల్ హెచ్ పిఎస్, ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, తిరుమలరెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి /నవంబర్ 28 వుదయం పతినిధి :- మోత్కూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ బి సి నాయకులు మాట్లాడుతూ బి సి ల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే దంపతులు సత్య శోదక ఆశ్రమాన్ని స్థాపించి మహిళలకి విద్య నేర్పిన వాళ్ళు కావున అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనం అందరం నడవాల్సిన అవసరం ఉంది మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనన వల్ల బి సి లకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ లు కూడా పెంచుతామని ముఖ్యమంత్రి గారు గౌ. శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి పేర్కొనటం జరిగింది అదే విధంగా కులగనన చేయించటం సంతోషం కావున ప్రతి ఒక్కరం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంద్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి కమిషనర్ శ్రీకాంత్ బి సి



విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ. కాగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మండల నాయకులు బయ్యాని రాజు సుధాగాని పాండు కూరాకుల అంజయ్య కూరెళ్ల ఉ ప్పలయ్య స్వామీ రాయుడు హన్మకొండ నరసింహ చారి బుర్ర రాము పోచం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటాం., జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి 28 (వు దయం ప్రతినిధి) ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల నుండి అధికారికంగా ఇసుక రవాణా చేయడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో రహదారిపై వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను నిలిపి ఆయా వాహనాలలో తరలిస్తున్న ఇసుక సంబంధిత పత్రాలను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేసుకున్న ప్రకారంగా తరలిస్తున్నారని తెలిపారు. అనంతరం మండలంలోని కర్జి గ్రామంలో గల ఇసుక రీచ్ను సందర్శించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని గొల్లపల్లి, నెన్నెల గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని, సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గొల్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటశాల, ఆహార నిల్వలు, గదులు, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని, వంట చేసే సమయంలో వంట చేసే వారు శుభ్రత పాటించాలని తెలిపారు.

# నేడే జిల్లా స్థాయి సైన్స్ ఫేయర్.!



హనుమకొండ, నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శణ ( డి.ఎల్. బి .వి .పి)-2024 మరియు ఇన్స్పైర్ అవార్డుల మూల్యాంకనం, ప్రాజెక్టు ప్రదర్శన-2023 లను హన్మకొండలోని ప్రశాంత్ నగర్ లోగల తేజస్వి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని వెల్లడించారు. ఇన్స్పైర్ అవార్డులకు ఎంపికైన 120 మంది విద్యార్థులు వారు గత సంవత్సరం నామినేషన్ చేసుకున్న అంశాలతో ప్రదర్శనలకు హాజరు అవుతారని చెప్పారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు గైడ్ ఉపాధ్యాయునితో పాటు ప్రదర్శన పోటీకి హాజరు కావాలి . శనివారం సాయంత్రం మూడు గంటలకు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు సర్టిఫికెట్లు అందజేయబడుతాయి. ఇట్టి ప్రదర్శనలను తిలకించడం కోసం శుక్రవారం హనుమకొండ, కాజీపేట, ఐనవోలు, హసన్ పర్తి, దామెర, ధర్మసాగర్, ఆత్మకూర్, నడికుడ మండలాలు మరియు శనివారం భీమదేవరపల్లి, వేలేరు, పరకాల, ఎల్కతుర్తి, కమలాపూర్, శాయంపేట,మండలాల నుండి విద్యార్థులను ప్రదర్శనలకు తీసుకొని రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులను కోరారు. పోటీకి హాజరయ్యే విద్యార్థులకు ఈ ప్రదర్శనలో భాగంగా ఒకరోజు సెమినార్ సుస్థిర భవిష్యత్ మరియు ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు (మిల్లెట్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అండ్ హెల్త్) అనే అంశంపై ఒక రోజు సెమినార్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి గారు తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయుటకు సీనియర్ ప్రధానోపాధ్యాయులు తో వివిధ కమిటీ లను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి వాసంతి తెలిపారు.

# ఘనంగా రైతు పండగ : కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్, ( 2024 నవంబర్ 28 వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా, ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గత సంవత్సర కాలంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయడం జరిగింది అని తెలిపారు.

- మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాలు
- రైతు భరోసా పథకం

సంవత్సరం 2023-24:
263,933 రైతులకు194.54కోట్లు
- రుణ మాఫీ పథకం

మొత్తం: 82,294 రైతులకు రూ.604.21 కోట్లు మాఫీ.
- 2వ విడత (రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్ష వరకు): 21,618 రైతులకు రూ.204.40 కోట్లు.
- రైతు బీమా పథకం

2023 డిసెంబర్ - 2024 నవంబర్: 1,029 రైతు కుటుంబాలకు రూ.54 కోట్లు చెల్లింపు.
- పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ (2024)మొత్తం పంపిణీ : 5,599 క్వింటాల్స్, 60 శాతం రాయితీపై.

జీలుగ: 4,017 క్వింటాల్స్.
జనుము: 1,582 క్వింటాల్స్.
మొత్తం సబ్సిడీ నగదు: 3,10,08,966.
లబ్ధిదారులు: 11,027 రైతులు.
- పంట నష్ట పరిహారం

2024: 957 2, 714.17 25 71,44,250 (10 రూ.10,000 ).
- వరి సన్నధాన్యం కొనుగోలు

వానాకాలం 2024: 307 మంది రైతులకు రూ.3,69,75,232 మద్దతు ధర ం రూ.79,68,800 బోనస్ చెల్లింపు.

ఈ పండగ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ , మెదక్ జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ఈ థకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి అమలులో జిల్లా వ్యవసాయ శాఖ పాటించిన కృషిని ప్రశంసించారు. ఈ విజయాలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అంకిత భావంతో, మరియు వారి సంక్షేమానికి చేసిన కృషిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. రైతుల అభివృద్ధి అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారిప్రతాప్ సింగ్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సుదీర్ఘంగా పనిచేయడం సంతృప్తినిచ్చింది - బదిలీపై వెళ్తున్న డీఈవో గోవిందరాజులు

## నాగర్ కర్నూల్ జిల్లా ఆప్యాయతలు, అనురాగాలుకు నిలువైన నిలువుటద్యం



నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి)సుదీర్ఘకాలంగా నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో పనిచేయడం ఎంతో తనకి ఎంతో సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్తున్న డిఇఓ గోవిందరాజులు అన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ డిఇఓ ను ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు డీఈవోగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. గురువారం నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిఈఓ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ...సమాజంలో ప్రతి వ్యక్తికి మెరుగైన విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యా పరిరక్షణ కోసం తనతోపాటు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయలోకానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ పని చేసే అవకాశం రావడం, సమర్థవంతంగా, సుదీర్ఘ కాలంగా డిఇఓ గా పని చేసిన మధురస్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు, కార్యాలయ సిబ్బంది రానున్న రోజుల్లో జిల్లా ఉపాధ్యాయులకు మరింత ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిధిలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర, ఉమ్మడి జిల్లాలో అత్యుత్తమ స్థానాలు సాధించడం, పలు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు రూపొందించిన సైన్స్ కార్యక్రమాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తేవడం, బదిలీలు, పదోన్నతులు, డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా చేపట్టడం లాంటి ఎనో కార్యక్రమాలు తనకి ఎంతగానో సంతృప్తినిచ్చాయన్నారు. జిల్లా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై ఎంతో ఆప్యాయత కనబరిచారన్నారు. విధుల్లో సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు విద్యార్థులకు డిఇఓ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాజీవ్ విద్యా మిషన్ అధికారిగా, ఉమ్మడి జిల్లా డీఈవోగా, వివిధ శాఖల్లో పనిచేసిన కాలంలో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా, వివాదాలకు ఆస్కారం లేకుండా పనిచేయడం జరిగిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దాదాపు 6 సంవత్సరాల కాలం పాటు జిల్లాలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, కానీ నాగర్ కర్నూల్ జిల్లా ఆప్యాయతలు, అభిమానానికి నిలువుటాద్దాం లాంటిదని, ప్రజలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై చూపిన అభిమానానికి జిల్లా నుండి బదిలీపై వెళ్తున్నందుకు కొంత మేరకు వ్యక్తిగతంగా తనకు బాధగా మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు సిబ్బంది వివిధ సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ...

సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ జిల్లా విద్యా అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషించారని, జిల్లాలో నిర్వహించిన బదిలీలు, పదోన్నతుల్లో ఎక్కడ ఎలాంటి తారతమ్యం భేదం లేకుండా నిర్వహించారని, మిగిలిన రెండు సంవత్సరాల ఉద్యోగ కాలం కూడా జిల్లాలో పనిచేసే రిటైర్డ్ అవుతారనే ఆశతో ఉన్నామని, వివిధ సంఘాల నాయకులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాను విద్యాపరంగా అత్యున్నత స్థానంలో నిలిచేలా కృషి చేశారని మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి,

ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రరావు, విజయ్ కుమార్, రాజిరెడ్డి, మురళి, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నిరంజన్, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దానయ్య, రాజేష్, ఆంజనేయులు, వెంకటయ్య, సురేందర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ అధికారులు సిబ్బంది శివ రత్నమ్మ, తిరుపతమ్మ, విష్ణు, వెంకటేశ్వర్లు శెట్టి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బద్రావతి భావన ఋషి దేవాలయ 16 రోజుల పండుగ

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కుల బాంధవులు, గ్రామ పెద్దలు



మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శివాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించినటువంటి మార్కండేయ సహిత బద్రావతి బావనారుషి దేవాలయ 16 రోజుల పండుగను వేదమూర్తులు త్రిశత్యాత్మక మాతా చారిటబుల్ ట్రస్ట్ కొంకపాక రాధాకృష్ణమూర్తి, బానుకిరణ్ శర్మ కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, శివ ధనంజయ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశపూజ ,హోమాధి కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. తదనంతరం భద్రావతి భావన ఋషి విగ్రహ మూర్తులకు అభిషేకాధి కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది, పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు గజ్జల శంకర్ రెడ్డి,బచ్చు శ్రీనివాస్ రెడ్డి, కాకునూరి వెంకటరెడ్డి,ఎన్టీవీ నరసింహారెడ్డిమరియు మేల్ల చెరువు మండల ఎమ్మార్వో జ్యోతి,ఎస్బిఐ మేనేజర్ మురళి,హుజూర్నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, చిన్నం వీరమల్లు, కొంగర నరసింహారావు, సంగిశెట్టి గోపాల్, గోలి నాగరాజు, గోలి శ్రీను, పిల్లలమర్రి పుల్లారావు, పెండెం రాములు, భద్రావతి భావన ఋషి దేవాలయ చైర్మన్ సామిలేటి రంగారావు, మామిడి కొండలు, మిట్ట కోలు సాయికుమార్, అవ్వారు రాజు, పి.శ్రీనివాసరావు, జి.నరేష్, సిహెచ్.శివ, ఎం.గణేష్, ఎం.నరేష్, వై.మధు, చందు,శశి,రమేష్ , నరేందర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి చెకుముకి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక.

## రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు. సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్.



ఖానాపురం నవంబర్ 28 వుదయం ప్రతినిధి.మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి పోటీలను నర్సంపేట గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన చెకుముకి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సైనిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ ఉపాధ్యాయ బృందము రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో గెలుపొందిన విద్యార్థులు పి వినయ్ కుమార్, పి విష్ణు, ఎన్ లోకేష్, డిసెంబర్ 14 నుండి 16 వరకు అదిలాబాదులో చెకుముకి ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొనే అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను నమ్మవద్దు : మెదక్ టౌన్ నాగరాజు





మెదక్, ( 2024 నవంబర్ 28 వుదయం ప్రతినిధి : సమాజంలో యువత పాత్ర కీలకమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని టౌన్ సిఐ నాగరాజు సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మహిళల రక్షణ, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐ నాగరాజు, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ప్రిన్సిపాల్ భవాని, సఖి సెంటర్ ఇంచార్జ్ రేణుక, మహిళ సాధికారత కోఆర్డినేటర్ సంతోషిని, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు



మెదక్, ( 2024 నవంబర్ 28 వుదయం ప్రతినిధి : మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ పరిజ్ఞానంనకు సంబందించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో రామాయంపేటకు చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థులు ఆర్.విష్ణు(10వ తరగతి), బి.సిరివదన(9వ తరగతి), డి.సారిక(8వ తరగతి) లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు డిసెంబర్ నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో మెదక్ జిల్లా తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డీఈవో రాధా కిషన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రామ్ కుమార్, గైడ్ టీచర్ రాంప్రసాద్ లు విద్యార్థులను అభినందించారు.

# బిజినెస్





## తగ్గినట్టే తగ్గి పెరిగిన బంగారం ధర..

తగ్గినట్టే తగ్గిన బంగారం ధర.. మళ్లీ ఒక్కసారిగా పెరిగింది. గత రెండు రోజుల్లో బంగారం ధర ఎలా ఉందో తెల్సా.? హైదరాబాద్‌లో తులం బంగారం ధర ఎంతుందో ఇప్పుడు చూద్దాం.. బంగారం కొనాలని చూస్తున్నారా.? కాస్త ఆగండి.! తగ్గినట్టే తగ్గినా గోల్డ్ రేట్స్.. మళ్లీ స్వల్పంగా పెరిగాయి. గడిచిన రెండు రోజుల్లో 24 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ. 280 మేరకు పెరిగింది. గ్లోబల్ మార్కెట్‌లో నెగటివ్ సిగ్నల్స్, అంతర్జాతీయంగా గోల్డ్ నిల్వలు, ఫెడ్ వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం లాంటి అంశాలు ఈ బంగారం ధరల్లో హెచ్చుతగ్గులను చూపిస్తున్నాయి. మరి ఈ తరుణంలో దేశంలోని వివిధ నగరాల్లో నమోదైన బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..? ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,670కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,210గా ఉంది. ఇక హైదరాబాద్‌తో పాటు కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబై, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,060గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77,520గా కొనసాగుతోంది. బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతుంటే.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గడిచిన నాలుగు రోజుల్లో సుమారు రూ. 2600 మేరకు తగ్గాయి వెండి ధరలు. నిన్న స్థిరంగా కొనసాగిన వెండి ధర.. ఇవాళ రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కిలో వెండి రూ. 89,400గా ఉంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి రూ. 97,800 కాగా, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ. 97,900గా కొనసాగుతోంది.

## ఆకర్షిస్తున్న ఆ ఈవీ స్కూటర్ అప్‌డేటెడ్ వెర్షన్..



భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ స్కూటర్లకు అత్యంత డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో స్టార్టప్ కంపెనీల నుంచి టాప్ కంపెనీల వరకు తమ ఈవీ వాహనాలను రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా బెంగళూరుకు చెందిన స్టార్టప్ రివర్ తన ఎలక్ట్రిక్ స్కూటర్ ఇండీని అప్‌డేట్ చేసింది. ఈ అప్‌డేటెడ్ వెర్షన్లోని ఫీచర్లు వినియోగదారులను ఆకట్టుకుంటాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రివర్ ఇండీ అప్‌డేటెడ్ వెర్షన్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. రివర్ ఇండీ అప్‌డేటెడ్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 1.43 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇది మునుపటి కంటే ఇప్పుడు రూ. 18,000 ఎక్కువ. అయితే ధరకు తగ్గట్టు యూజర్లను ఆకట్టుకునేలా ఫీచర్లు కూడా ఉన్నాయి. గతంలో బెల్ట్‌తో నడిచే సిస్టమ్ స్థానంలో సింగిల్-స్పీడ్ గేర్‌బాక్స్‌తో కొత్త చైన్ డ్రైవ్ మెకానిజం జోడించారు. రివర్ ఇండీని తొలిసారిగా 2023లో బెంగళూరులో ప్రారంభించారు. అధిక గ్రౌండ్ క్లియరెన్స్, యూనిక్ డిజైన్ కారణంగా కంపెనీ దీనిని స్కూటర్ల ఎస్‌యూవీగా పరిజయం చేసింది. చైన్ డ్రైవ్ మెకానిజమ్‌కి మారడం వల్ల తక్కువ యాజమాన్య ఖర్చులతో యజమానులకు మెరుగైన విశ్వసనీయత లభిస్తుందని కంపెనీ పేర్కొంది. రివర్ ఇండీ ఇప్పుడు రెండు కొత్త రంగులలో అందుబాటులో ఉంది. వింటర్ వైట్‌తో పాటు స్టార్మ్ గ్రే రంగుల్లో కొనుగోలు చేయవచ్చు.

అయితే ప్రస్తుతం మాన్‌సూన్ బ్లూ, సమ్మర్ రెడ్, స్ప్రింగ్ ఎల్లో ఉండగా దీన్ని రెండు రంగులకే పరిమితం చేశారు. రివర్ ఇండీ స్కూటర్‌ను ఓ సారి చార్జీ చేస్తే 110 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. అయితే కంపెనీ ప్రతినిధులు మాత్రం 160 కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని చెబుతున్నారు. .ఇండీలో మూడు రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. ఎకో, రైడ్, రష్ మోడ్‌లు ఉండేవి. 4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ని ఉపయోగిస్తుంది. దీనిని 750 వాట్స్ ఛార్జర్‌ని ఉపయోగించి 5 గంటల్లో 0 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు. ముఖ్యంగా ఈ స్కూటర్ సీటు కింద 43 లీటర్లతో కూడిన 55 లీటర్ల లాక్ చేయగల నిల్వ స్థలాన్ని కూడా కలిగి ఉంటుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, 2 యూఎస్‌బీ పోర్ట్‌లు, 6 అంగుళాల రైడర్ డిస్‌ప్లే, ఫ్రంట్-సెట్ ఫుట్‌పెగ్‌లు వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా ఈ స్కూటర్ ఫా... రివర్స్ పార్కింగ్ ఫీచర్లను ఆకర్షిస్తాయి.

## ఆంధ్రప్రదేశ్‌కు ఇంత 'పవర్' ఉందా..?



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ రాష్ట్రంలో నిర్వహించిన అధ్యయనాల ప్రకారం భూ తలం నుంచి 120 మీటర్ల ఎత్తున గాలిమరలు ఏర్పాటు చేస్తే 74.9 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చని గుర్తించింది. సువిశాల సముద్ర తీరంతో పాటు ఎన్నో ప్రకృతి సహజసిద్ధ వనరులు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పవన విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి పుష్కలమైన అవకాశాలున్నాయి. జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి నవంబర్ 27న లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరులు, విద్యుత్తు శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో ఆంధ్రప్రదేశ్ పవన విద్యుత్తు సామర్థ్యం గురించి వెల్లడించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ రాష్ట్రంలో నిర్వహించిన అధ్యయనాల ప్రకారం భూ తలం నుంచి 120 మీటర్ల ఎత్తున గాలిమరలు ఏర్పాటు చేస్తే 74.9 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చని గుర్తించింది. ఒకవేళ 150 మీటర్ల ఎత్తున వీటిని ఏర్పాటు చేస్తే ఏకంగా 123.33 గిగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఆస్కారం ఉందని తేల్చింది. జల విద్యుత్తు, బొగ్గు ద్వారా ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యం మెగావాట్లలోనే ఉంటుంది. కానీ ఏకంగా 123 గిగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పవన విద్యుత్తుకు ఉందంటే.. మొత్తం రాష్ట్ర అవసరాలు తీర్చడంతో పాటు యావద్దేశానికి కూడా సరఫరా చేయగలినంత అని అర్థం. ఈ ఏడాది ఏప్రిల్ 19న అత్యధికంగా 13,319 మెగావాట్లు (13 గిగావాట్లు) విద్యుత్తును ఆంధ్రప్రదేశ్ వినియోగించుకుంది. అది కూడా వేసవిలో అంత అత్యధిక డిమాండ్ ఏర్పడింది. ఈ లెక్కన చూసినా.. దీనికి దాదాపు 10 రెట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులు అనగానే ఎవరికైనా సౌర విద్యుత్ గుర్తుకొస్తుంది. సూర్యరశ్మి పుష్కలంగా లభించే భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌర విద్యుత్ కోసం ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అమలు చేస్తున్నాయి. పైగా ఇంటి అవసరాలకు సరిపడా విద్యుత్తును స్వయంగా తయారు చేసుకునే వెసులుబాటు సౌర విద్యుత్తులో ఉంది. కానీ పునరుత్పాదక ఇంధన వనరుల్లో సౌర విద్యుత్‌తో పాటు పవన విద్యుత్తుకు కూడా విస్తారమైన అవకాశాలు ఉన్నాయి. దీని ద్వారా భారీ స్థాయిలో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. ఇంకా చెప్పాలంటే సౌర విద్యుత్తు కేవలం పగలు సూర్యరశ్మి ఉన్నప్పుడు మాత్రమే ఉత్పత్తి చేయగలం. కానీ పవన విద్యుత్తుకు పగలు, రాత్రి తేడా లేదు.. గాలి వీస్తే చాలు కావాల్సినంత విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చు. అయితే దీన్ని వ్యక్తిగత స్థాయిలో ఉత్పత్తి చేసుకోవడం సాధ్యం కాదు. పెద్ద పెద్ద గాలి మరలు వంటి భారీ నిర్మాణాలు అవసరమవుతాయి. అలా ఏర్పాటు చేస్తే నిరంతరం పెద్ద మొత్తంలో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. ఇందుకు అనువైన ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటి అని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో అర్థమవుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం పవన విద్యుత్తు ద్వారా 4.09 గిగావాట్ల సామర్థ్యంతో విద్యుత్తు అందుబాటులో ఉంది. ఇంకా 120 గిగావాట్ల వరకు ఈ సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది.

## మూడు రెట్లు పెరిగిన దొంగ నోట్లు



భారత్‌లో పెద్ద నోట్లను రద్దు చేయడం ద్వారా దొంగ నోట్లను కట్టడి చేయడంతో పాటుగా దేశ, విదేశాల్లోని నల్లధనాన్ని వెలికితీస్తామని బీరాలు పలికిన ప్రధాని నరేంద్ర మోడీ ఆచరణలో ఘోరంగా విఫలమయ్యారు. కనీసం నకిలీ నోట్లను కూడా అరికట్టలేక మోడీ సర్కార్ చేతులెత్తేసింది. మూడేళ్లలో దొంగనోట్లు మూడు రెట్లు పెరిగిపో యాయి. 2018-19 నుంచి 2022-23 వరకు నకిలీ రూ.500 నోట్లు 317 శాతం పెరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2018-19లో రూ.500 విలువ కలిగిన మొత్తం 2186.5 కోట్ల నకిలీ నోట్లను గుర్తించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దీంతో పోల్చితే 2022-23లో ఏకంగా 9,111 కోట్ల దొంగ నోట్లు బయటపడ్డాయన్నారు. వీటిలో 316.6 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లయ్యిందన్నారు. 2023-24లో రూ.500 నకిలీ నోట్ల సంఖ్య 85,711గా నమోదయిందన్నారు. 2018-19లో 2,184 కోట్ల రూ.2 వేల నకిలి కరెన్సీ గుర్తించగా, 2022-23లో రూ.980 కోట్లు నకిలీ పెద్ద నోట్లు బయటపడ్డాయి. 2023-24లో ఏకంగా 2,603.5 కోట్ల నకిలీనోట్లు ఉన్నట్లు గుర్తించారు.

ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం కరెన్సీలో రూ.500 నోట్ల వాటా 86.5 శాతంగా ఉంది. గతేడాది ఇదే సమయానికి 77.1 శాతంగా ఉంది. గతేడా ది మేలో రూ.2వేల నోట్లను ఉపసంహరించుకోవడం ద్వారా రూ.500 నోట్లు ఎక్కువగా చలామణిలోకి వచ్చాయి.

## మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు



భారత్‌లోని మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు పెరిగాయి. ఆదాయాలు తగ్గడంతో వారి వినిమయంపైనా ప్రభావం పడుతోంది. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ నివేదిక ప్రకారం.. మధ్యతరగతిని ముఖ్యంగా మూడు సవాళ్లు వెంటాడుతున్నాయి. ఆర్థిక మందగమనానికి తోడు టెక్నాలజీ సమస్యలు, కుటుంబాల ఆదాయాలు క్షీణించడం. ఒకప్పుడు ఉపాధి పొందడంలో అత్యంత కీలకంగా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఆటోమేషన్, ఇతర సాంకేతికతతో ఆ వర్గం వారికి ఉద్యోగాలను లేకుండా చేస్తోంది. అదే విధంగా కార్యాలయాలు, ఫ్యాక్టరీల్లోనూ క్లరికల్, సూపర్‌వైజరీ పోస్టులు తగ్గాయి. "అవుట్‌సోర్సింగ్, ఆటోమేషన్ వాటితో ఖర్చు తగ్గించే చర్యల కారణంగా అనేక మేనేజర్ స్థాయి పోస్టులు అదృశ్యమవుతున్నాయి. ఎఐతో కొన్ని ఉద్యోగాలు పోతున్నాయని ఇటీవల విప్రో ఛైర్మన్ ప్రేమ్‌జీ వ్యాఖ్యలే నిదర్శనం. వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఇబ్బందులు పెరుగుతున్నాయి." అని నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ మాజీ ఛైర్మన్ పిసి మోహనన్ పేర్కొన్నారు. కరోనా తర్వాత భారత వృద్ధి మందగించింది. ఆర్థిక వ్యవస్త తిరోగమనంలోకి నెట్టబడింది. 2008 ఆర్థిక పతనం వంటి సంక్షోభం కాకపోయినప్పటికీ 2024-25 సెప్టెంబర్ త్రైమాసికంలో కార్పొరేట్ ఆదాయాలు భారీగా తగ్గాయి. గడిచిన రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత క్షీణత. ఆర్థిక వ్యవస్థలలో ఇటువంటి తిరోగమనాలు సాధారణమే అయిప్పటికీ.. మధ్యతరగతిపై వాటి ప్రభావం తీవ్రంగా ఉంది. వినియోగాన్ని భారీగా తగ్గిస్తుంది. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. గడిచిన 50 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా జిడిపిలో కుటుంబాల పొదుపు భారీగా పడిపోయింది. పెరుగుతున్న గృహ రుణాల భారం పరిస్థితిని మరింత దిగజార్చింది. స్థూల పొదుపులు స్థిరంగా ఉన్నప్పటికీ, అన్‌సెక్యూర్డ్ రుణాలు పెరగడం నికర పొదుపులను దెబ్బతీస్తున్నాయి. తక్కువ ఆదాయాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. మధ్యతరగతి ప్రజల వ్యయాలు తగ్గడంతో పట్టణ వినిమయం తగ్గిందని ఇటీవల నెస్లె ఇండియా ఎండి సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. మధ్యతరగతిలోని ప్రతికూల పరిస్థితుల వల్లే అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. ఆహార పానీయాల రంగంలో రెండంకెల వృద్ధి రేటు ఇప్పుడు 1.5 శాతం నుంచి 2 శాతానికి పడిపోయిందని నారాయణన్ తెలిపారు.

## రూపాయి డీలా



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోయింది. బుధవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు పతనమై 84.44 స్థాయికి దిగజారింది. అమెరికాకు ట్రంప్ అధ్యక్షునిగి ఎన్నికైన తర్వాత డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. మరోవైపు చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. భారత స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు తరలిపోవడంతో ప్రతికూల ప్రభావం పడుతోంది.

ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.38 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84.48 కనిష్ట స్థాయిని తాకింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచనుంది.

# జాతీయం - అంతర్జాతీయం

## ఉద్యోగం కోసం మతమార్పిడి రిజర్వేషన్లకు విరుద్ధం



న్యూఢిల్లీ : విశ్వాసం లేకుండా కేవలం ఉద్యోగం కోసం మతమార్పిడులు రిజర్వేషన్ విధానానికి విరుద్ధం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. పుదుచ్చేరికి చెందిన సి.సెల్వరాణి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పైవిధంగా తీర్పునిచ్చింది. క్రిస్టియన్ కమ్యూనిటీలో పుట్టినప్పటికీ, తర్వాత హిందూ మతం స్వీకరించినందున తనకు ఎస్‌సి సర్టిఫికేట్‌ను జారీ చేయాలని ఆ మహిళ పిటిషన్‌లో కోరింది. ఎస్‌సి కోటాలో ప్రభుత్వ ఉద్యోగం పొందేందుకు ఉద్దేశ్యపూర్వకంగా హిందూమతంలో చేరినట్లు తెలుస్తోందని కోర్టు పేర్కొంది. "భారత్ లౌకిక దేశం.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం.. ప్రతి పౌరుడు తమకి నచ్చిన మతాన్ని ఆచరించడానికి, ప్రకటించడానికి హక్కు ఉంది. వేరే మతంలోకి మారవచ్చు. అయితే దాని సూత్రాలు, సిద్ధాంతాల ద్వారా నిజమైన ప్రేరణ పొందినపుడు వేరే మతంలోకి మారవచ్చు. కానీ రిజర్వేషన్ ప్రయోజనాల కోసం మాత్రమే మతం మారడాన్ని అనుమతించలేము. ఇది రిజర్వేషన్లకు వ్యతిరేకం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే" అని జస్టిస్ పంకజ్ మిథాల్, ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం పేర్కొంది.

## విప్లవ నేత కాస్ట్రోకు అరుణాంజలి



హవానా: మన జ్ఞాపకాల్లో వారు రగిలించిన జ్వాలలు రగులుతున్నంత కాలమూ వీరులకు మరణం లేదు. ఇందుకు విరుద్ధంగా, లక్షలాదిమంది ప్రజల ఆకాంక్షలకు, గౌరవానికి చిహ్నంగా మారిన వ్యక్తులను మనం విస్మరిస్తే ఇక మనం మన గమ్యాన్ని పోగొట్టుకున్నట్లే. ఒక వెయ్యి సంవత్సరాలు గడిచినా కూడా హవానా యూనివర్శిటీ మెట్లు ప్రతి నవంబరు 25వ తేదీన జన సంద్రంతో పులకిస్తాయి. ఆ జనాల మదిలో ఫైడెల్ కాస్ట్రో పేరు ప్రతిధ్వనిస్తూ వుంటుంది. ఆ మహా విప్లవ వీరుడు మనల్ని వదిలివెళ్ళి 8సంవత్సరాలైన సందర్భంగా ఈ సోమవారం కూడా ఇవే దృశ్యాలు చోటు చేసుకున్నాయి. ఈ నెల 25 సాయంత్రం జరిగిన కార్యక్రమానికి క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రటరీ, దేశ అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్, పొలిటికల్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షుడు, సెంట్రల్ కమిటీ నిర్వహణా కార్యదర్శి ప్రభృతులు హాజరయ్యారు. తమ ప్రియతమ నేతకు విప్లవాంజలి ఘటించారు. కాస్ట్రో చూపిన దారిలో ముందుకు సాగుతూ, ఆయన కన్న కలలు న్యాయం, శాంతిలను సాకారం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని రివల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్ఎఆర్) పొలిటికల్ డైరెక్టరేట్ అధిపతి అయిన మేజర్ జనరల్ విక్టర్ రోజో రామోస్ పేర్కొన్నారు. నేడు మనం పెను సవాళ్ళను ఎదుర్కొంటున్నాం, అనేక ప్రతికూలతలు, పరిమితులు కూడా వున్నాయి. అయితే అవసరాలు వనరులను అధిగమించవచ్చు కానీ సంకల్పశక్తిని, మనిషి సృజనాత్మకతను అధిగమించలేవని మనకు చూపించిన మహా నేతను మనం ఇక్కడ స్మరించుకోవాల్సి వుందని రోజో రోమోస్ వ్యాఖ్యానించారు.

## రెండో రోజూ స్తంభించిన పార్లమెంట్



న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారం రెండో రోజూ పార్లమెంటును కుదిపేసింది. దీనిపై జెపిసితో విచారణ జరిపించాలని ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. అవి ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించారు. దీంతో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు సభా మధ్య భాగంలోకి దూసుకెళ్లిన నిరసన తెలపగా, మిగతా ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేచి నడవలో నిలబడి నినాదాలు చేశారు. ప్రశ్నోత్తరాలను అనుమతించాల్సిందిగా వారికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఈ గందరగోళం మధ్య బిజెపి ఎంపీ అరుణ్ గోవిల్ ఒక ప్రశ్న అడిగారు. అయినా, నిరసనలు కొనసాగడంతో సభను తొలుత మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఆ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను గురువారానికి వాయిదా వేశారు. ఎగువ సభలోనూ ఇదే పరిస్థితి. దీంతో సభను 11.30 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను చైర్మన్ ధన్‌కర్ గురువారానికి వాయిదా వేశారు. వేల కోట్ల రూపాయాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ జైల్లో ఉండాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. చిన్న, చిన్న ఆరోపణలతోనే వందలాది మందిని అరెస్టు చేశారని, అలాంటప్పుడు వేల కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీని ఎందుకు అరెస్టు చేయరని ఆయన ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభ వాయిదా పడిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష నేత రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, "అదానీ ఆరోపణలను అంగీకరిస్తారని మీరు అనుకుంటున్నారా? ఆయన ఎప్పటిలానే బుకాయిస్తారు. ఆయన పాల్పడిన ఆర్థిక నేరాలకు జైలులో పెట్టాలి. కానీ, దీనికి భిన్నంగా ప్రభుత్వం ఆయనను కాపాడేందుకు యత్నిస్తోంది. ఇది చాలా దారుణం" అని రాహుల్ విమర్శించారు.



## జెజెఎంకి అదనపు నిధులు ఇవ్వండి

న్యూఢిల్లీ : జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పథకానికి అదనపు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలుసుకుని రాష్ట్రంలో తాగు నీటి పథకాలకు తోడ్పాటు నివ్వాలని కోరారు. దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జెజెఎం పథకం లక్ష్యాలను రాష్ట్రంలో గత ప్రభుత్వం గాలికొది లేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జెజెఎం ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జెజెఎం కింద కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. ఖర్చు చేసిన నిధులతో జరిపించిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జెజెఎం ఆశయాలకు అనుగు ణంగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డిపిఆర్‌ను తయారు చేసిందని తెలిపారు. పథకం కింద గ్రామీణ ప్రజలందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించామని పేర్కొన్నారు. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది తమ ఆశయమన్నారు.

## ఈడీ బృందంపై దాడి

న్యూఢిల్లీ : సైబర్ ఫ్రాడ్-లింక్డ్ మనీ లాండరింగ్ కేసులో గురువారం సోదాలు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై నిందితులు దాడికి పాల్పడ్డారని అధికారులు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనపై ఫెడరల్ ఏజెన్సీ పోలీసు ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. పిపిపివైఎల్ సైబర్ యాప్ మోసానికి సంబంధించిన కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా ఈడీ సోదాలు చేపట్టింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అశోక్ శర్మ, అతని సోదరుడు సహా నిందితులు ఈడీ బృందంపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఈడీ బృందంలో ఒక అదనపు డైరెక్టర్ గాయపడ్డారని మీడియా వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఈడీ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. అగ్రశ్రేణి చార్టర్డ్ అకౌంటెంట్‌లను లక్ష్యంగా చేసుకుని భారతదేశం అంతటా పనిచేస్తున్న భారీ సైబర్‌క్రైమ్ నెట్‌వర్క్‌తో ముడిపడి ఉన్న వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ యొక్క హై-ఇంటెన్సిటీ యూనిట్ ఈ రోజు విస్తృతమైన సోదాలు ప్రారంభించిందని పేర్కొంది. ఫిషింగ్ స్కామ్‌లు, క్యూఆర్ కోడ్ మోసం, పార్ట్ టైమ్ జాబ్ స్కామ్‌లతో సహా వేలాది సైబర్ క్రైమ్‌ల నుండి వచ్చిన అక్రమ నిధుల లాండరింగ్‌ను వెలికితీసేందుకు ఈ దర్యాప్తును సాగిందని వెల్లడించింది.

## ట్రంప్ బెదిరింపుల అనంతరం మెక్సికో కీలక నిర్ణయం

వాషింగ్టన్ : అక్రమ వలసదారులను అడ్డుకునేందుకు మెక్సికో అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అన్నారు. యునైటెడ్ స్టేట్స్‌లోకి అక్రమ వలసదారుల ప్రవాహాన్ని ఆపడంలో విఫలమైనందుకు మెక్సికో, కెనడా నుండి వచ్చే అన్ని దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ బెదిరింపులకు దిగిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ ద్వారా తెలియజేశారు. అక్రమ వలసదారులకు సంబంధించి తాను మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌తో ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలోకి డ్రగ్స్ ప్రవాహాన్ని అరికట్టేందుకు, ఈ డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ఏం చేయాలనే విషయమై ఇద్దరూ మాట్లాడుకున్నారని ట్రంప్ తెలిపారు. "మా దక్షిణ సరిహద్దులోకి ప్రజలు ప్రవేశించకుండా మెక్సికో అడ్డుకుంటుంది. ఇది తక్షణమే అమలులోకి వస్తుంది. ఇది అమెరికా(యుఎస్ఎ)లోకి అక్రమ వలసలను ఆపడానికి చాలా దోహదపడుతుంది. ధన్యవాదాలు" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై జనవరి 20న సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. తాను అధికారం చేపట్టిన తర్వాత చేసే పనులలో ఇదొకటని తెలిపారు.

## కాల్పుల విరమణ

### ఇజ్రాయిల్, హిజ్బుల్లా ఒప్పందం



జెరూసలేం: గత 14 నెలలుగా లెబనాన్‌లో సాగుతున్న మారణహోమానికి ఇజ్రాయిల్, హిజ్బుల్లా స్వస్తి చెప్పాయి. ఇరు పక్షాలు బుధవారం కాల్పుల విరమణను ప్రారంభించాయి. ఒప్పందాన్ని హిజ్బుల్లా ఉల్లంఘిస్తే తిరిగి దాడి జరుపుతానని ఇజ్రాయిల్ ప్రకటించింది. దక్షిణ లెబనాన్ ప్రజలెవ్వరూ త్వరపడి స్వస్థలాలకు చేరుకోవద్దని, సైన్యం ఇప్పటికీ అక్కడ మోహరించి ఉన్నదని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు. ఒప్పందం ప్రకారం తొలుత రెండు నెలల పాటు ఇరు పక్షాలు కాల్పుల విరమణ పాటిస్తాయి. దక్షిణ లెబనాన్ నుండి హిజ్బులా మిలిటెంట్లు వైదొలుగుతారు. అలాగే ఇజ్రాయిల్ దళాలు కూడా తమ సరిహద్దుకు చేరుకుంటాయి. వేలాది అదనపు లెబనాన్ దళాలు, ఐరాస శాంతి పరిరక్షక దళాలు దక్షిణ ప్రాంతంలో మోహరిస్తాయి. అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ బృందం ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుంది. కాల్పుల విరమణ బుధవారం ఉదయం నాలుగు గంటలకు ప్రారంభమైంది. ఇజ్రాయిల్ దళాలు మంగళవారం బీరూట్‌లో పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపాయి. ఘర్షణ ప్రారంభమైన తర్వాత భారీ స్థాయిలో దాడులు జరగడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ఇరు పక్షాల మధ్య యుద్ధం తీవ్రమవుతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. వైమానిక దాడుల్లో 42 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. కాగా గాజాలో జరుగుతున్న భీకర పోరు ప్రస్తావన మాత్రం కాల్పుల విరమణ ఒప్పందంలో లేదు. ఇప్పటికీ హమాస్ చేతిలో కొన్ని డజన్ల మంది బందీలుగా ఉన్నారు. ఘర్షణ రోజురోజుకూ తీవ్ర రూపు దాలుస్తోంది. ఒప్పందాన్ని హిజ్బులా ఉల్లంఘిస్తే దానిపై దాడి చేసే హక్కు ఇజ్రాయిల్‌కు ఉంటుందా అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఒప్పందంలో ఈ అంశాన్ని కూడా చేర్చాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ పట్టుబట్టారు. అయితే లెబనాన్, హిజ్బుల్లా అందుకు అంగీకరించలేదు.

## నిరసనలు విరమించిన పీటీఐ



ఇస్లామాబాద్: మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వీధి నిరసనలు నిర్వహించిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) మద్దతుదారులు తమ ఆందోళనలను విరమించారని స్థానిక మీడియా బుధవారం తెలిపింది. మంగళవారం రాత్రి రాజధాని ఇస్లామాబాద్‌లో భద్రతా బలగాలు దాడి చేసి, వందలాదిమందిని అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. తాత్కాలికంగా నిరసనలను విరమించినట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపిందని జియో న్యూస్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. సెంట్రల్ ఇస్లామాబాద్‌లో ఒక ప్రాంతంలో లైట్లన్నింటినీ తీసివేసి, పెద్ద మొత్తంలో బాష్పవాయు గోళాలను ప్రయోగించారని జియో న్యూస్, ఎఆర్‌వై బ్రాడ్‌కాస్టర్ తెలిపాయి. దీంతో నిరసనకారులు మొత్తంగా చెల్లా చెదురైపోయారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగర కార్మికులు ఆ ప్రాంతంలోని శిధిలాలను తొలగించి, షిప్పింగ్ కంటెయినర్లను కొన్నింటిని తొలగించారు. భారీ బందోబస్తు చర్యలతో నిండిన ఆ ప్రాంతంలో ఆందోళనకారులు వాహనాలు చాలావరకు అక్కడే వుండిపోయాయి. పార్టీ నిరసనలను విరమించిందని పెషావర్ నగర అధ్యక్షుడు తెలిపారు. సరైన రీతిలో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త వ్యూహం రూపొందిస్తామని చెప్పారు.

## వాట్సాప్, జీమెయిల్ వద్దు

### ప్రభుత్వాధికారులకు జమ్మూకాశ్మీర్ ఆదేశాలు




జమ్మూకాశ్మీర్ : అధికారిక డాక్యుమెంట్లను పంపించే విషయంలో థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లైన వాట్సాప్, జీమెయిల్‌లను ఉపయోగించటాన్ని జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధించింది. సమగ్రత, భద్రతను కారణాలుగా పేర్కొన్నది. థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌ల ఉపయోగం ద్వారా ఉండే ముప్పును ఎత్తి చూపింది. ఈ మేరకు సున్నితమైన, అధికారిక సమాచార మార్పిడి విషయంలో ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం.. గోప్యత, పరిమిత సమాచార మార్పిడి, ప్రసారం కోసం ప్రభుత్వాధికారులు ఇక ప్రభుత్వ ఈమెయిల్ సర్వీసులను, దాని తక్షణ సురక్షిత సందేశ ప్లాట్‌ఫామ్‌లను కచ్చితంగా ఉపయోగించాలే ఆదేశాలు జారీ అయ్యాయి. సున్నిత, రహస్య, గోప్యమైన సమాచార ప్రసార విషయంలో థర్డ్-పార్టీ టూల్స్ అయిన వాట్సాప్, జీమెయిల్, ఇలాంటి ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్న ట్రెండ్ అధికారుల్లో పెరిగిపోతున్నదన్న విషయం యంత్రాంగం దృష్టికి వచ్చిందని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ సెక్రెటరీ సంజీవ్ వర్మ అన్నారు. థర్డ్-పార్టీ టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా అది అనధికారిక యాక్సెస్, సమాచార ఉల్లంఘన, రహస్యమైన సమాచార లీక్‌కు దారి తీయగలదని తెలిపారు. వాట్సప్, జీమెయిల్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు లేవని ఆయన నొక్కి చెప్పారు. అలాంటి టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల సమగ్రత దెబ్బతింటుందనీ, తీవ్రమైన భద్రతా ఉల్లంఘనలకు దారి తీస్తుందని తెలిపారు. వీటికి బదులుగా ప్రభుత్వ మెసెజింగ్ ప్లాట్‌ఫామ్‌లైన ఎన్ఐసీ ఈమెయిల్, సంవాద్, సందేశ్‌లను ఉపయోగించాలని ప్రభుత్వాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## ప్రతీకార చర్యలు తప్పవు

మెక్సికో సిటీ: మాదకద్రవ్యాల రవాణాను, శరణార్ధులను కట్టడి చేయకపోతే అమెరికా నుండి వచ్చే ఉత్పత్తులపై 25శాతం టారిఫ్‌లు విధిస్తామంటూ అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో తాము కూడా ప్రతీకార చర్యలు తీసుకుంటామని మెక్సికో ప్రకటించింది. ఈ మేరకు మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షబ్నమ్ ఒక ప్రకటన జారీ చేశారు. ఇలాంటి పెనాల్టీలు విధించడం వల్ల అమెరికాకు వెళ్ళే శరణార్ధులు లేదా మాదకద్రవ్యాల రవాణా ఆగదని అన్నారు.

పైగా ఇరు దేశాల్లో ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి కారణమవుతాయని తెలిపారు. దానికి బదులుగా ఈ సవాళ్ళను ఎదుర్కొనడంలో పరస్పరం సహకరించుకోవాలని ఆమె పిలు పిచ్చారు. విధించిన ప్రతి పన్నుకు ప్రతిగా తాము కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు స్తంభించేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ఈ మేరకు ఆమె ట్రంప్‌నకు మంగళవారం ఒక లేఖ రాశారు. చట్టవిరుద్ధమైన ఇమ్మిగ్రేషన్, ఫెంటానిల్ మాదకద్రవ్యాల సంక్షోభం నేపథ్యంలో ట్రంప్ సోమవారం మాట్లాడుతూ కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చ రించారు. అమెరికా నుండి భారీగా ఆయుధాలు అక్రమ రవాణా అవుతున్నాయని వాటివల్ల మెక్సికో తీవ్రంగా ఇబ్బందులు పడుతోందని షబ్నమ్ చెప్పారు. అయినా ఇలా టారిఫ్‌లు విధించడం వల్ల కలిగే ప్రయోజనాలేంటని ఆమె ప్రశ్నించారు.

# చక్కని ఆరోగ్యం

## ప్రకృతి ప్రసాదించిన అద్భుత మూలిక



ప్రకృతి ప్రసాదించిన అద్భుత మూలిక ఈ మొక్క ఇది.. మన ఆరోగ్యానికి సంజీవని అని చెప్పవచ్చు. పెద్దలకు ఈ ఆకు ఏంటో తెలిసే ఉంటుంది. గుంటగలగర మొక్క. నీటి కాలువలు, గుంటల పక్కన పెరిగే ఈ చిన్న మొక్క తెల్లని పూలతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రాచీన భారతీయులకు అందాన్ని ఆరోగ్యాన్ని ఆయువును అందించిన అమృత ఔషధం-గుంటగలగర. ఆకలి కోల్పోయిన వారికి ఇది అమృతం వంటిది. ఇది మందగించిన కంటిచూపును పెంచడమే కాక పూర్తిగా కోల్పోయిన దృష్టిని కూడా తిరిగి అందిస్తుంది. ఊడిపోయిన, నెరసిన, పలుచగా మారిన తలజుట్టును తిరిగి నల్లగా దృఢంగా వచ్చేలా చేస్తుంది. ఇది నాశికలో శ్వాసకు అడ్డుపడే చెడు కఫాన్ని, నాశికలో పెరిగే కొయ్య కండరాలను కరిగిస్తుంది. ఇది శరీర రక్షణకు మూలమైన కాలేయం, ప్లీహం వంటి అవయవాలకు ప్రాణం పోసి రక్తాన్ని శుద్ధి చేసి, వృద్ధి చేస్తుంది. అంతేకాదు చర్మంపై మచ్చలు, ముడతలు పోగొడుతుంది. దీన్ని ఒక సంవత్సరంపాటు వాడటం వల్ల సర్వవ్యాధులను నివారిస్తుంది. గుంటగలగర మొక్కలు నీటి ఒడ్డున, పంట పొలాల గట్లపైన ఎక్కడపడితే అక్కడ వర్షాకాలంలో విస్తారంగా పెరుగుతాయి. భూమిపైన ఒకటి నుండి రెండడుగుల ఎత్తు వరకు పెరుగుతూ వీటి కాండం, కొమ్మలపైన తెల్లని నూగు ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులకు దివ్యౌషధం: ఇది కారము, చేదు రుచులతో, ఉష్ణ స్వభావంతో రసాయనసిద్ధిని కలిగించే అమృతగుణం కలిగి ఉండటంవల్ల అన్నిరకాల కఫ, వాత రోగాలను నివారిస్తుంది. 1)గుంటగలగర ఆకులను కొంచెం నీటితో మెత్తగా నూరి ఆ ముద్దను తలకు పట్టించి ఆరిన తరువాత తలస్నానం చేయాలి. ఇదే రసాన్ని బట్టలో వడగట్టి ముక్కులో చుక్కలుగా వేసుకొని పీలుస్తూ ఉండాలి. దీనివల్ల దీర్ఘకాలికమైన తలనొప్పి, తలబరువు, మెదడు బలహీనత, చిన్న వయసులోనే వెంట్రుకలు తెల్లబడటం వంటి సమస్యలు నివారించబడతాయి. 2) గుంటగలగర ఆకుల రసం, నువ్వులనూనె సమంగా కలిపి పాత్రలో పోయాలి. చిన్న మంటపైన రసమంతా ఇగిరిపోయి, నూనె మిగిలే వరకూ మరిగించాలి. ఆ తర్వాత దించేసి, వడపోయాలి. దీన్ని ఒక గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. రోజూ రెండుపూటలా ఈ తైలాన్ని రెండు ముక్కులలో ఐదు చుక్కల మోతాదుగా వేసి, పీలుస్తుంటే నాశికా వ్యాధులు తగ్గడమేగాక దృష్టి, జుట్టు పెరుగుతాయి. గుంటగలగర ఆకులకు తగినంత నీరు కలిపి, నూరి బట్టలో పిండి ఆ రసాన్ని నోటిలో పోసుకొని ఐదు నుండి పదినిమిషాల పాటు పుక్కిలిస్తే నోటి పూత, నాలుకపూత, నాలుకపై పగుళ్ళు, నోటిలో పుండ్లు మొదలైన సమస్యలు తొలగిపోతాయి. కడుపునొప్పికి: వయసును బట్టి ఐదు నుండి పది గ్రాములు ఆకుల్ని తీసుకొని, కొద్దిగా ఉప్పు కలిపి మెత్తగా నూరి అరకప్పు నీటిలో కలపాలి. దీన్ని వడబోసి వచ్చిన రసాన్ని ఉదయం, సాయంత్రం రెండుపూటలా భోజనానికి గంటముందు తాగితే కడుపునొప్పి, కడుపు ఉబ్బరం, పేగులలో అలజడి, మలబద్ధకం తగ్గుతాయి. చర్మవ్యాధులకు చక్కని మందు: ఆకులను నీటితో మెత్తగా నూరి ఆ ముద్దను గజ్జి, తామర, దద్దుర్లు, దురదలు, పుండ్లు, కురుపులు, గాయాలు తదితర చర్మ సమస్యలకు పై పూతగా వేయాలి. గంట తరువాత స్నానం చేస్తే క్రమంగా ఇవి సమసిపోతాయి. లేదా గుంటగలగర వేళ్లు, వేళ్ళ పొడి, ఇంట్లో కొట్టుకున్న పసుపుకొమ్ముల పొడి సమ పాళ్లల్లో కలిపి నిల్వ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండుపూటలా అరచెంచా మోతాదులో తీసుకుంటే చర్మవ్యాధులు తగ్గుతాయి. అతి వేడి, మంటలు, నొప్పులకు: మట్టి మూకుడులో శుభ్రంచేసిన వామువేసి అది మునిగే వరకూ గుంటగలగర ఆకుల రసం పోసి, రాత్రంతా నానబెట్టాలి. మరునాడు ఆ పాత్రను ఎండలో పెట్టి మధ్యమధ్యలో కలుపుతూ ఉంటే సాయంత్రానికి రసమంతా గింజలలోకి ఇంకి పోతుంది. దీన్ని బాగా ఎండనివ్వాలి. ఆ తర్వాత ఆ గింజల్ని పొడి చేసి, జల్లెడపట్టి నిల్వ చేసుకోవాలి. కప్పు మంచినీటిలో పావుచెంచా పొడి వేసి, బాగా కలిపి రెండుపూటలా భోజనానికి గంట ముందుగా తాగాలి. ఇలా క్రమంగా చేయడం వల్ల పైత్యం, ఉద్రేకం తగ్గుతాయి. అందుకు కారణమైన కాలేయము (లివర్) సహజస్థితికి చేరుతుంది. అరికాళ్లు, అరిచేతుల మంటలు, దురదలు, నొప్పులు, పగుళ్ళు, చర్మం ఎండిపోవడం, నల్లగా మాడిపోవడం, పెదాలు పగలడం మొదలైన సమస్యలన్నీ తగ్గుతాయి. కాలేయ, ప్లీహ వ్యాధికి: ఆకులు, కొమ్మలు కడిగి, దంచి వడపోసిన రసం రోజూ రెండుపూటలా భోజనానికి గంట ముందుగా పావుకప్పు చొప్పున తాగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయ వాపు, ప్లీహ వాపు తగ్గి పోతాయి. దీనివల్ల రక్తం శుద్ధవుతుంది. వృద్ధి కూడా చెందుతుంది. చర్మ రోగాలు, మలబద్ధకం, నపుంసకత్వం మొదలైన వ్యాధులూ సమసిపోతాయి. కుష్టురోగం కూడా సంవత్సర కాలంలో పూర్తిగా తగ్గుతుంది. అయితే కుష్టు వ్యాధిగ్రస్తులు ఆవు పాలతో మాత్రమే తీసుకోవాలి.



## బెల్లంతోపాటు ఈ ఒక్కటి కలిపి తింటే

### ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు..!

ఇది రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో మద్దతు ఇస్తుంది. బెల్లం వివిధ ఖనిజాలు, విటమిన్ల మూలం, ఇది మొత్తం రోగనిరోధక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. వాటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరం రక్షణ విధానాలను బలోపేతం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం అప్పుడే వణికిస్తోంది. ఉదయం ఎనిమిది దాటినా చలి తీవ్రత తగ్గటం లేదు. నవంబర్ నెలలోనే చలి తీవ్రత ఇలా ఉంటే.. జనవరి, ఫిబ్రవరి నెలలో ఎలా ఉంటుందోనని ప్రజల్లో ఆందోళన మొదలైంది. అయితే, చలిని తట్టుకోవడానికి తగిన పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. ఆయుర్వేదం ప్రకారం, చలికాలంలో పసుపు, చిన్న బెల్ల ముక్కతో రోజును ప్రారంభించడం ఎన్నో విధాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది మీలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి, వాపును తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పసుపులో కర్కుమిన్, ఐరన్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మిమ్మల్ని చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే, ఈ రెండు పసుపు, బెల్లం కలిపి తినడం వల్ల మీ బలహీనమైన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందని చెబుతున్నారు. జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి కూడా పసుపు, బెల్లం కలిపి తీసుకుంటే అద్భుత ఫలితం ఉంటుంది. ఇది మీలో జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. బెల్లం పేగు కదలికలను ప్రేరేపిస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పసుపు కాలేయ పనితీరుకు తోడ్పడే నిర్విషీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది. బెల్లం శరీరంలో విష వ్యర్థాలను బయటకు పంపడం ద్వారా శరీరాన్ని శుభ్రపరుస్తుంది. పసుపు ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో మద్దతు ఇస్తుంది. బెల్లం వివిధ ఖనిజాలు, విటమిన్ల మూలం, ఇది మొత్తం రోగనిరోధక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. వాటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరం రక్షణ విధానాలను బలోపేతం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## చిన్న విషయాలు కూడా గుర్తుండట్లేదా?

నేటి జీవనశైలి కారణంగా చాలా చిన్న వయసులోనే జ్ఞాపకశక్తి క్షీణిస్తుంది. దీంతో చిన్న విషయాలు కూడా గుర్తుంచుకోలేక సతమతమవుతున్నారు యువత. ఈ కింది ట్రిక్ ఫాలో అయితే ఏ విషయమైనా జీవితాంతం గుర్తుండిపోతుంది..సాధారణంగా అందరిలోనూ ఒక రకమైన మతిమరుపు ఉంటుంది. అయితే ఇది కొందరిలో కాస్త తీవ్రగా ఉంటుంది. దీనిని అలా వదిలేస్తే త్వరలోనే జ్ఞాపకశక్తి కోల్పోవల్సి వస్తుంది. ప్రతి ఒక్కరిలో చిన్న చిన్న విషయాలైనా, చిన్న విషయాలైనా మర్చిపోవడం సర్వసాధారణం. కానీ సమస్య మరీ ఎక్కువగా ఉంటే ఇబ్బందులు తప్పవు. అయితే మీకెవరికైనా కూడా తరచుగా మరచిపోయే అలవాటు ఉంటే మాత్రం జాగ్రత్త పడాల్సిందే. ఈ కింది కొన్ని టిప్స్ ఫాలో అయితే జ్ఞాపక శక్తికి పదును పెట్టవచ్చు.సాధారణంగా అందరిలోనూ ఒక రకమైన మతిమరుపు ఉంటుంది. అయితే ఇది కొందరిలో కాస్త తీవ్రగా ఉంటుంది. దీనిని అలా వదిలేస్తే త్వరలోనే జ్ఞాపకశక్తి కోల్పోవల్సి వస్తుంది. ప్రతి ఒక్కరిలో చిన్న చిన్న విషయాలైనా, చిన్న విషయాలైనా మర్చిపోవడం సర్వసాధారణం. కానీ సమస్య మరీ ఎక్కువగా ఉంటే ఇబ్బందులు తప్పవు. అయితే మీకెవరికైనా కూడా తరచుగా మరచిపోయే అలవాటు ఉంటే మాత్రం జాగ్రత్త పడాల్సిందే. ఈ కింది కొన్ని టిప్స్ ఫాలో అయితే జ్ఞాపక శక్తికి పదును పెట్టవచ్చు. నిపుణుల ప్రకారం.. మీ జ్ఞాపకశక్తిని సులభంగా పెంచుకోవడానికి కొన్ని 'రీకాల్ పద్ధతులను' అనుసరించడం మంచిది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడమే కాకుండా ముఖ్యమైన విషయాలను మరచిపోకుండా చూసుకోవచ్చు. మీరు గుర్తుంచుకోవాలనుకుంటున్న విషయం లేదా వస్తువు మొదటి అక్షరాన్ని గుర్తుంచుకోవాలి. ఆ అక్షరం సహాయంతో మీరు సులభంగా గుర్తుంచుకోగలరు. సాధారణంగా ఇది త్వరగా మరచిపోకుండా చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అంతే కాకుండా చిన్న పిల్లలకు కూడా ఈ టెక్నిక్ బాగా ఉపయోగపడుతుంది. R అంటే పునరావృతం. అంటే ఒక్కసారి చదివింది.. మీరు మళ్ళీ మళ్ళీ చదువుతూ ఉండాలి. ఇలా చదవడం ద్వారా, మెదడులో కంటెంట్ సులభంగా గుర్తుంచుకోవడానికి అవకావం ఉంటుంది. కాబట్టి ఆ విషయం త్వరగా మరచిపోలేరు. దీర్ఘ విషయాలు గుర్తుంచుకోవడం కష్టంగా ఉన్నప్పుడు వాటిని మూడు భాగాలుగా విభజించడం ద్వారా వాటిని గుర్తుపెట్టుకోవచ్చు. అంటే మీకు అవసరమైన వస్తువులను చిన్న భాగాలుగా విభజించడం. ప్రతి భాగాన్ని మళ్లీ కనెక్ట్ చేయడం, ఆ అక్షరాలను గుర్తుంచుకోవడం చేయాలి. ఇలా చేయడం వల్ల మీరు దేన్నీ మర్చిపోకుండా గుర్తుంచుకోగలుగుతారు. విద్యార్థులు తాము చదివిన విషయాలను గుర్తుంచుకోవడానికి కూడా ఈ పద్ధతి చాలా సహాయపడుతుంది.

## పచ్చకర్పూరం వాడటం వల్ల కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!



కర్పూరం గురించి దాదాపు అందరికీ తెలిసిందే.. దీని గురించి మనకు ప్రత్యేకంగా పరిచయం చెయాల్సిన అవసరం లేదు. కర్పూరంలో వివిధ రకాలు ఉన్నాయి. వాటిలో సాధారణ కర్పూరం, ముద్ద కర్పూరంతో పాటు పచ్చ కర్పూపం కూడా ఉంటుంది. పచ్చ కర్పూరాన్ని దైవకార్యాలు, ప్రసాదాలలో ఎక్కువగా వాడుతుంటారు. గుడిలో తీర్థం, ప్రసాదంలో తప్పకుండా పచ్చకర్పూరం కలిపి తయారు చేస్తారు. అలాంటి పచ్చ కర్పూరం ప్రయోజనాల గురించి ఎప్పుడైనా ఆలోచించారా..? కర్పూరం ఆగ్నేయాసియా ప్రాంతంలో కర్పూర చెట్ల నుండి తయారు చేస్తారు. దీని వాసన చాలా బలంగా, ఆహ్లాదంగా ఉంటుంది. కర్పూరాన్ని స్వచ్ఛతకు ప్రతిరూపంగా భావిస్తారు. ఇది ప్రతికూల శక్తిని దూరం చేస్తుందని నమ్ముతారు. పండుగ సందర్భాలలో, దేవుడి ఉత్సవాలు, నైవేద్యాలలో పచ్చ కర్పూరాన్ని వాడతారు. పచ్చ కర్పూరం ఉపయోగించిన ప్రదేశం చాలా ప్రశాంతంగా, మనసుకు హాయిని ఇస్తుంది. కర్పూరం ఆగ్నేయాసియా ప్రాంతంలో కర్పూర చెట్ల నుండి తయారు చేస్తారు. దీని వాసన చాలా బలంగా, ఆహ్లాదంగా ఉంటుంది. కర్పూరాన్ని స్వచ్ఛతకు ప్రతిరూపంగా భావిస్తారు. ఇది ప్రతికూల శక్తిని దూరం చేస్తుందని నమ్ముతారు. పండుగ సందర్భాలలో, దేవుడి ఉత్సవాలు, నైవేద్యాలలో పచ్చ కర్పూరాన్ని వాడతారు. పచ్చ కర్పూరం ఉపయోగించిన ప్రదేశం చాలా ప్రశాంతంగా, మనసుకు హాయిని ఇస్తుంది. కర్పూరాన్ని ఔషదాల తయారీలోనూ, సౌందర్య ఉత్పత్తులలోనూ ఉపయోగిస్తారు. ఇక పచ్చకర్పూరాన్ని వంటలలో ఎక్కువగా వాడుతుంటారు. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని అందిస్తుంది. తీపి పదార్థాల తయారీలో వాడినప్పుడు తీపి రుచిని మరింత పెంచుతుంది. ఆహారాన్ని ఎక్కువకాలం తాజాగా ఉంచుతుంది. పచ్చకర్పూరాన్ని శరీరంలోకి తీసుకోవడం వల్ల ఎన్నోసమస్యలు తగ్గుతాయి. తమలపాకుతో కలిపి పచ్చ కర్పూరం తీసుకోవడం వల్ల వేడి తగ్గుతుంది.

ఆరోగ్య పరంగా పచ్చ కర్పూరం ఎన్నో గొప్ప లక్షణాలు కలిగి ఉంటుంది. రోజుకి కొంత మోతాదులో కర్పూరం తీసుకుంటే లైంగిక సమస్యలు తగ్గుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. ఏదైనా అతిగా తిన్నప్పుడు జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నప్పుడు పచ్చ కర్పూరం వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఆహారం బాగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నిమ్మరసంలో కర్పూరం కలిపి రాయడం వల్ల మొటిమలు, మచ్చల సమస్య తగ్గుతుంది. నూనెలో కలిపి రాయడం వల్ల వేధించే చుండ్రు సమస్య తగ్గిపోతుంది. ఇకపోతే, వంటల్లో పచ్చకర్పూరాన్ని చాలా కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించాలి. ఎక్కువ మొత్తం ఉపయోగిస్తే ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది. చిటికెడు కర్పూరం లేదా వంట పరిమాణాన్ని బట్టి ఒక చిన్న ముక్క పచ్చ కర్పూరం వేస్తే సరిపోతుంది. అంతకు మించి వాడకూడదు. ఒక వేళ వాడితే అది శరీరానికి విషంలా పని చేస్తుందని అంటున్నారు. పచ్చ కర్పూరం వల్ల శరీరంలో పాయిజన్ ఏర్పడితే వికారం, వాంతులు, మైకం, మూర్చలు, కొన్ని ప్రమాదకర పరిస్థితులలో మరణం వరకు వెళ్లే సందర్భాలు కూడా ఉంటాయి.

## హాట్, కోల్డ్ కంప్రెస్‌లు ఏయే సందర్భాల్లో వాడాలి?

మన ఒంట్లో ఎక్కడైనా నొప్పిగా ఉంటే వేడి నీటితో కాపడం పెట్టడం అలవాటు. అలాగే ఒక్కోసారి ఐస్ క్యూబ్ లతో కూడా కాపడం పెడుతుంటారు. అయితే చాలా మందికి ఈ రెండింటిలో ఎలాంటి నొప్పికి ఎలాంటి ప్యాక్ వాడాలో తెలియక అన్నింటికీ ఒకటే వాడేస్తుంటారు. ఇది సమస్యలకు దారి తీస్తుందని అంటున్నారు నిపుణులు.. శరీరంలో ఏ భాగంలోనైనా నొప్పి ఉంటే హాట్, కోల్డ్ కంప్రెస్‌లు సాధారణంగా చికిత్స చేయడానికి ఉపయోగిస్తుంటారు. ఈ విధానం మన దేశంలో ఎప్పటి నుంచో ఉంది. ఈ ట్రిక్ వైద్యులు సిఫార్సు చేస్తుంటారు. నొప్పిని తగ్గించి, ఉపశమనం కలిగించడంలో ఇవి బలేగా ఉపయోగపడతాయి. వేడి లేదా చల్లటి నీరు కలిగిన ఐస్ క్యూబ్స్ నొప్పి ఉన్న చోట్ల ఉంచితే నొప్పి, వాపును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్‌లేని సంప్రదాయ పద్ధతి. కానీ చాలా మందికి ఏ పరిస్థితులలో ఏ కంప్రెస్ (వేడి లేదా చల్లని) ఉపయోగించాలో తెలియదు. నిపుణుల మాటల్లో ఈ సమాచారం మీకోసం.. అన్ని సందర్భాల్లో వేడి ప్యాక్ అవసరం ఉండదు.

ఐస్ ప్యాక్ ఎప్పుడు వేయాలో తెలుసుకోవడం కూడా చాలా అవసరం. కొన్నిసార్లు ఈ రెండు చికిత్సలు అవసరమవుతాయి. గాయపడిన ప్రదేశానికి వేడిని ఉపయోగించడం సాధారణంగా రక్త ప్రవాహాన్ని ప్రేరేపించి, ప్రసరణను పెంచుతుంది. ఉష్ణోగ్రతలో స్వల్ప పెరుగుదల కూడా నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కండరాల పని తీరును పెంచుతుంది.


దీర్ఘకాలిక నొప్పి, కీళ్ల నొప్పులకు హీట్ థెరపీని ఉపయోగిస్తారు. సాధారణ వాపు, తీవ్రమైన గాయాలు, నొప్పికి కోల్డ్ థెరపీ లేదా క్రయోథెరపీని ఉపయోగించవచ్చు.



ఉదాహరణకు మీరు గేమ్ ఆడుతున్నప్పుడు పడిపోవడం, కాలు వాచడం లేదా బంప్ ఉంటే ఐస్ ప్యాక్ ఉపయోగించవచ్చు. కండరాలలో నొప్పి ఉంటే వేడి నీటి ప్యాక్ మంచిదని నిపుణులు చెబుతున్నారు. హీట్ థెరపీ లేదా థర్మోథెరపీ కండరాల నొప్పి, దీర్ఘకాలిక నొప్పి, పాదాల నొప్పి, శస్త్రచికిత్స లేదా శస్త్రచికిత్స తర్వాత నొప్పి, ఆర్థరైటిస్, వృద్ధాప్య నొప్పులు, గాయాలు వేగంగా నయం కావడానికి ఉపయోగపడుతుంది. కానీ హీట్ థెరపీని కణజాలంలోకి రక్తస్రావం వల్ల కలిగే తీవ్రమైన ఇన్ఫ్లమేటరీ గాయాలకు చికిత్స చేయదు. గాయపడిన ప్రాంతానికి వేడిని వర్తింపజేయడం వల్ల రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. తద్వారా పరిస్థితి మరింత దిగజారుతుంది. కాబట్టి ఈ పరిస్థితిలో జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం.

ఐస్ ప్యాక్‌లు వాపు, మంట, గాయం వల్ల కలిగే నొప్పి నివారణకు ఉపయోగిస్తారు. గాయం తర్వాత మొదటి 48 గంటల్లో ఐస్ ప్యాక్ ఉపయోగకరంగా ఉంటుంది. చీలమండ పగుళ్ల వంటి గాయాలకు ఐస్ ప్యాక్‌లను తరచుగా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. మరోవైపు ఇది కీళ్ల నొప్పులను తగ్గించడానికి, కండరాలను సడలించడానికి కూడా సహాయపడుతుంది. అయినా ఉపశమనం కలిగించకపోతే వెంటనే డాక్టర్‌ను కలవాలి.

# సినిమా



## శ్రీగాంధారిగా భయపెట్టిస్తానంటున్న హన్సిక

దేశముదురు సినిమాతో ఎంట్రీలోనే సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హన్సికా మోత్వానీ . ఆ తర్వాత తెలుగులో లీడింగ్ స్టార్ హీరోలతో నటించి సూపర్ ఫేం కొట్టేసింది. తెలుగు, తమిళ భాషల్లో కోట్లాదిమంది అభిమానులున్న ఈ భామ ఓ వైపు గ్లామరస్ పాత్రల్లో కనిపిస్తూనే.. మరోవైపు హార్రర్ సినిమాలు కూడా చేస్తుందని తెలిసిందే. ఈ భామ నటించిన హార్రర్ జోనర్ సినిమా శ్రీగాంధారి ఆర్ కన్నన్ దర్శకత్వం వహించాడు. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి గంధర్వ కోటలో ఉన్న రహస్యాలను ఎలా బయటకు తీసుకువచ్చారనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో హన్సిక హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగులో లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సరస్వతి డెవలపర్స్‌తో కలిసి రాజు నాయక్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీగాంధారిలో మెట్రో శిరీష్, మయిల్ సామి, తలైవాసల్ విజయ్, ఆడుకాలం నరేన్, స్టంట్ సిల్వా, వినోదిని, పవన్, బ్రిగిడా సాగా, వడివేల్ మురుగన్, కలైరాణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు

## ఈసారి ఫుల్ మాస్

**‘పుష్ప 2 ది రూల్’ నుంచి మరో సాంగ్.!**

”దెబ్బలు పడతయి రాజా దెబ్బలు పడతయిరో.. కిస్ కిస్ కిస్ కిస్సిక్.. కిస్సా కిస్సా కిస్ కిస్సిక్.. దెబ్బలు పడతయి రాజా దెబ్బలు పడతయి రో.. దెబ దెబ దెబ్బలు పడతయి రో” అంటూ పుష్ప 2 సాంగ్‌తో ప్రస్తుతం సోషల్ మీడియాలు అన్ని ఊగిపోతున్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘పుష్ప2: ది రూల్’ ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్‌తో పాటు కిస్సిక్ సాంగ్ తెగ ట్రెండ్ అవుతున్నాయి. అయితే ఈ హైప్‌ని మరింత పెంచుతూ.. మూవీ నుంచి మరో మాస్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించి దేవిశ్రీ ప్రసాద్ హింట్ కూడా ఇవ్వగా.. నేడు కేరళలో జరిగే పుష్ప ఈవెంట్‌లో ఈ పాటకు సంబంధించి అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ మూవీకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ఈ నెల 30 నుంచి స్టార్ట్ కాబోతున్నట్లు తెలుస్తుంది.



## నా కెరీర్‌లో ఎక్కువ కష్టపడింది ‘వర్షం’ సినిమాకే

తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకోచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గోన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకోచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.






## ఓటీటీలోకి ‘అప్పుడో ఇప్పుడో ఎప్పుడో’

యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘అప్పుడో ఇప్పుడో ఎప్పుడో’ సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహించాడు. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రోడక్షన్స్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ చిత్రం నవంబర్ 08న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రావడం రావడమే మిక్సడ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్నప్పటి నుంచి కార్ రేసర్ అవ్వలన్నది రిషి (నిఖిల్) కల. అయితే అనుకోకుండా తార (రుక్మిణి వసంత్) అనే అమ్మాయితో ప్రేమలో పడతాడు. కానీ కొన్ని కారణల వలన వీరిద్దరికి బ్రేకప్ అవుతుంది. బ్రేకప్ అనంతరం రేసర్ అవ్వాలనే లక్ష్యంతో లండన్ వెళ్లి అక్కడ పార్ట్ టైం పనులు చేస్తుంటాడు. అయితే ఈ క్రమంలోనే అక్కడ తులసి (దివ్యాంశ కౌశిక్) అనే అమ్మాయితో పరిచయం ఏర్పడి మళ్లీ ప్రేమలో పడతాడు. పెళ్లి చేసుకుందాం అనుకుంటాడు. అయితే ఇంతలోనే తులసి మయం అవ్వుతుంది.

## ఓటీటీలోకి ప్రశాంత్ అంధగన్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ ప్రశాంత్ లీడ్ రోల్‌లో నటించిన సినిమా అంధగన్ త్యాగరాజన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఆగస్టు 9న థియేటర్లలో విడుదల కాగా మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. సిమ్రాన్ నెగెటివ్ రోల్‌లో నటించింది. కాగా ఈ సినిమాను థియేటర్లలో మిస్సయిన వారి కోసం 100 డేస్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది. అంధగన్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. అంధగన్ ప్రైమ్ వీడియోలో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఈ చిత్రం ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందనేది చూడాలి. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీలో ప్రియా ఆనంద్, కార్తీక్, సముద్రఖని, యోగిబాబు, కేఎస్ రవికుమార్, ఊర్వశి, కార్తీక్ ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషించారు.



# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

-మొదటిపేజీ తరువాయి

డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది.

**ఎన్నో ఏళ్ల కల..**

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

**డివిజన్‌కు అన్ని అర్హతలు..**

ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారింది. దీంతో తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. అయితే ప్రధానంగా దక్షిణ భారతదేశ రైల్వేకు గేట్‌వేగా ఉన్న కాజీపేటను డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. కాజీపేట మీదుగా ఉత్తర, మధ్య భారతదేశానికి రైళ్లు నడుస్తున్నాయి. కాజీపేట, వరంగల్ స్టేషన్ల మీదుగా నిత్యం సుమారు 200కు పైగా గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు భూపాలపల్లి, గోదావరిఖని, మణుగూరు, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న బొగ్గు రవాణా కాజీపేట మీదుగానే జరుగుతోంది. ఎక్కువ ఆదాయం వచ్చే జంక్షన్లలో కాజీపేట ముందంజలో ఉంది.

**2019లో పీయూష్ గోయెల్ ప్రకటన..**

తెలంగాణలో ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఆ రెండు కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో వాటిని వేరుగా చూడటం లేదు. ఇక




సికింద్రాబాద్ డివిజన్‌కు అతి సమీపంలో ఉండటంతో కాజీపేటకు డివిజన్ ఇవ్వటం కుదరటం లేదని కేంద్రం చెబుతోందని.. అయితే విజయవాడకు కేవలం 30కి.మీ. దూరంలోనే ఉన్న గుంటూరును డివిజన్ చేసినప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్‌కు 120కి.మీ. దూరంలో ఉన్న కాజీపేటను డివిజన్ చేయటంలో అభ్యంతరం ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. నల్లగొండ జిల్లాలో కొంత భాగం గుంటూరు డివిజన్‌లో, మరికొంత భాగం సికింద్రాబాద్‌లో కొనసాగుతోంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. వాస్తవానికి 2019లోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని లోక్‌సభ వేదికగా వెల్లడించారు. అయినా... రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తెస్తూనే ఉన్నారు.రాష్ట్ర విభజన సమయంలోనే తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేటలో 'ఇంటెగ్రల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)'ని ఏర్పాటు చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

**పునర్విభజన చట్టం ప్రకారం..**

రాష్ట్ర అపాయింట్‌మెంట్ డే నుంచి ఆరు నెలల్లోగా భారతీయ రైల్వే ఫీజిబిలిటీ స్టడీ చేస్తుందంటూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లోని 13వ షెడ్యూలు, ఐటెమ్ నెంబర్ 10 స్పష్టతనిచ్చింది. రైల్వే కనెక్టివిటీని పెంచడానికి కృషి చేస్తుందని వెల్లడించింది. ఫీజిబిలిటీ స్టడీ కోసం రైల్వే సీనియర్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేదు. అయితే... 2019 నవంబర్‌లోనే పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి కోచ్ ఫ్యాక్టరీ గురించి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని వెల్లడించారు. అయినా... రాష్ట్రం తరపున అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రానికి విజ్ఞప్తులు పంపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ కోసం రూ.380 కోట్ల విలువైన 150.5 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. రైల్వే శాఖ 60 ఎకరాలను మాత్రమే అడిగితే... రాష్ట్రం ఏకంగా 150 ఎకరాల స్థలాన్నిచ్చింది. వాస్తవానికి భారతీయ రైల్వేలోని 17 జోన్లలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచే అత్యధిక ఆదాయం వస్తుంది.

**రైల్వే కనెక్టివిటీ ..**

తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ చాలా తక్కువగా ఉంది. కానీ... జోన్ పరిధిలో కోచ్ ఫ్యాక్టరీలు, ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌లు లేవు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు అవసరమైన ప్యాసెంజర్ కోచ్‌లను పెరంబుదూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని నుంచి తెప్పించుకుంటున్నారు. ఈ దృష్ట్యా ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ 1969 తెలంగాణ ఉద్యమ కాలం నుంచే డిమాండ్ ఉంది. అప్పట్లోనే ఉద్యమకారులు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ పోరాడారు. తెలంగాణకు ప్రతిపాదించిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించారు. దాంతో మొండి చెయ్యే ఎదురైంది. ఎట్టకేలకు విభజన చట్టంలో మరోసారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించారు. ఈసారి కూడా హామీ నెరవేరడం లేదు.

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రయోజనం**

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రాష్ట్రానికి పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దాదాపు రూ.500 కోట్లతో ఏర్పాటు చేసే కోచ్ ఫ్యాక్టరీతో దాదాపు 2000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనికి బదులుగా కాజీపేటలో 'పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్'ను ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దీని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయాలున్నాయి. కోచ్‌లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని పక్కన పెట్టి, గూడ్స్ వ్యాగన్ల మెయింటెనెన్స్‌కు సంబంధించిన ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను పెడితే ప్రయోజనమేమిటని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

## ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ





సంగారెడ్డి జిల్లా/ పటాన్చెరు మండలం, ఇంద్రేశం ,నవంబర్28(వుదయం ప్రతినిధి): ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి. లిపాఠశాలలో అవసరమైన మరమ్మతులు వెంటనే చెప్పటాలని ఆదేశం. లిప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి. లిసంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బిసి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు, స్టోర్ రూమ్, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. మరుగుదొడ్లు కిటికీలు డోర్ లకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశించారు. భవనం యజమానితో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తాసిల్దారులు ఎంఈవోలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకత నిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందేల చూడడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు వారి స్థాయిలో జరిగే మరమత్తు పనులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులకు మేలు ప్రకారం నాణ్యమైన భోజనం అందాల చూడాలని ఎక్స్పైరీ డేట్ దాటిన వస్తువులు వాడకూడదు అని సూచించారు.

వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఒ కిరణ్ కుమార్,

తహాసిల్దార్ రాంబాబు, వసతి గృహ అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

తీసుకొచ్చినట్లు నవీన్‌మిత్తల్ వెల్లడించారు.

## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను..



**నల్గొండ:** తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ –విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతామని చెప్పారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ. 500కు సిలిండర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పర్యటిస్తారని.. ఆ తేదీని రేపు ప్రకటిస్తామని చెప్పారు. పలు ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మెడికల్ కాలేజ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారని అన్నారు. ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్ గురుకులాకు పోదామంటే తాను వస్తాను.. కానీ పిలగాళ్లు కేటీఆర్, హరీష్ వాఖ్యలపై తాను మాట్లాడనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి



-మొదటిపేజీ తరువాయి

బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, పుకార్లతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు

# దూసుకుపోతున్న 'మెట్రో'.. రికార్డుసాయిలో ప్రయాణికులు

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఏడేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు సంబంధించిన వేడుకలు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఇవాళ(గురువారం) జరిగాయి. మెట్రో ప్రయాణంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఇప్పుడు ఈ స్థితికి మెట్రో వచ్చిందని చెప్పారు. ఏడేళ్ల క్రితం ఇదే రోజున ప్రధానమంత్రి నేంద్రమోదీ మెట్రో రైల్ ప్రారంభించారని గుర్తుచేశారు. మెట్రోతో పాటు తన ప్రయాణం కూడా 7ఏళ్లు పూర్తి అయ్యిందని చెప్పారు. ఎల్ అండ్ టీ చేపట్టిన ప్రతి ప్రాజెక్టు విజయవంతంగా ముందుకు వెళుతుందని అన్నారు.

**ప్రభుత్వ సహకారం..**

ప్రభుత్వం నుంచి ఈ ప్రాజెక్టుకు మంచి సహకారం వచ్చిందన్నారు. రాబోయే మూడు నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు లాభాల్లోకి వస్తుందని వివరించారు. ప్రజా రవాణాపై చాలా ఒత్తిడి ఉందని అన్నారు. ఢిల్లీ మెట్రో 22 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో ఉందని తెలిపారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైల్‌లో బ్యాక్ బోన్‌గా ఉండనున్నాయని చెప్పారు. హైదరాబాద్ మెట్రో చాలా ఏకో ఫ్రెండ్లీ సిస్టమని తెలిపారు. కార్బన్ కమిషన్‌ను తగ్గించడంలో హైదరాబాద్ మెట్రో చాలా కీలకంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో 7 నుంచి 8 శాతం ప్రయాణికులను మెట్రో తమ గమ్యస్థానాలకు చేర్చుతుందని అన్నారు. కరోనా టైంలో కొంత ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. తర్వాత అన్ని మెట్రోల కంటే వేగంగా హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. ఇప్పుడు సాధారణంగా 4.67 లక్షల ప్యాసింజర్స్ ఉండగా అత్యధికంగా 5.6 లక్షల ప్యాసింజర్స్ వచ్చారన్నారు. అమీర్‌పేట్ మెట్రో ఉదయం సాయంత్రం సమయాల్లో చాలా ఎక్కువ రద్దీగా ఉందని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు హైదరాబాద్ మెట్రో రైలు కట్టుబడి ఉందని తెలిపారు.

**విస్తరణ జరగకపోవడంతో..**

కాగా.. గత పదేళ్లలో ఏ మాత్రం విస్తరణ జరగకపోవడంతో హైదరాబాద్ మెట్రో దేశంలో రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయిందని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మొదటి స్థానంలో ఢిల్లీ (415 కిలోమీటర్లు), రెండో స్థానంలో బెంగళూరు (74 కిలోమీటర్లు) ఉన్నాయని చెప్పారు. అక్కడి ప్రభుత్వాలు చొరవ తీసుకోవడంతో మెట్రో విస్తరణ పెద్దఎత్తున జరిగిందన్నారు. మనవద్ద 69 కిలోమీటర్ల వరకే చేపట్టామని, విస్తరణ గురించి వెంటనే పట్టించుకోకుంటే 9వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.



హైదరాబాద్ మెట్రో ప్రారంభించి ఏడేళ్లయిన సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి రసూల్‌పురాలోని మెట్రో భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలో అన్ని ప్రాంతాలకు మెట్రో రైలును నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. మొదటి దశ సమయంలో మెట్రో వద్దని చాలామంది వ్యతిరేకించారని, ఇప్పుడు తమకంటే తమకు కావాలని పట్టుపడుతున్నారని తెలిపారు. మొదటి దశ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి రెండో దశ ప్రతిపాదనలను స్వయంగా సమీక్షించారని చెప్పారు. జనవరి నుంచి సెప్టెంబరు వరకు పదిసార్లు తమతో సమీక్షలు నిర్వహించారన్నారు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రపంచంలోనే విజయవంతంగా మెట్రోను నడిపిస్తున్న ఏకైక నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని వ్యాఖ్యానించారు.

**కేంద్రానికి డీపీఆర్ సమర్పణ**

రెండో దశలో 116.4 కిలోమీటర్ల మేర ఆరు కారిడార్లను ప్రతిపాదించామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 6వ కారిడార్ (ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కి.మీ.) ప్రతిపాదనలు విడిగా రూపొందించామని, మిగిలిన 5 కారిడార్ల (76.4కి.మీ.) పనుల డీపీఆర్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో నవంబరు 4న కేంద్రానికి సమర్పించామని చెప్పారు. రెండు నెలల్లోపు కేంద్రం నుంచి అనుమతి రావచ్చని తెలిపారు. రెండో దశలో రైళ్ల సగటు వేగం గంటకు 35 కిలోమీటర్లు ఉంటుందని, దీన్ని నాగోల్–ఎయిర్‌పోర్ట్ లైన్‌లో పెంచే అవకాశం ఉందన్నారు. ఈ మార్గంలో మొత్తం 24 స్టేషన్లను ప్రతిపాదించామని, వాటిలో 4 స్టేషన్లు తగ్గించి వేగం పెంచుతామన్నారు. ప్రారంభంలో 3 కోచ్‌లతో రైళ్లను నడిపిస్తామని, తర్వాత 6 కోచ్‌లకు పెంచుతామన్నారు. ఫేజ్–1 అనుభవంతో పార్కింగ్, బస్‌బేలు, ఆటోల కోసం స్టేషన్ల గ్రౌండ్ లెవెల్‌లో స్థలాలు సేకరిస్తామన్నారు. రెండో దశ విస్తరణలో కిలోమీటర్‌కు నిర్మాణ వ్యయం రూ.318 కోట్లుగా అంచనా చేశామని చెప్పారు. రెండో దశలో ప్రతిపాదించిన 5 కారిడార్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.7,313 కోట్లు (30శాతం), కేంద్రం వాటా రూ.4,230 కోట్లు (18శాతం) కాగా, మిగ తా 48శాతం అంటే రూ.11,693 కోట్లను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుతో జైకా, ఏడీబీ, ఎన్‌డీబీ వంటి అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాలు సేకరిస్తున్నామని ఎంవీఎస్ రెడ్డి వివరించారు. ఈ రుణాలపై 2 శాతం వడ్డీ ఉంటుందన్నారు. మిగతా 4శాతం అంటే రూ.1,033 కోట్ల పెట్టుబడిని పీపీపీ విధానంలో సమకూర్చుకుంటామని తెలిపారు. మొదటి దశలో భారతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ 9 శాతం నుంచి 10 శాతం ఉండటంతో నిర్మాణ సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న 7.5 కిలోమీటర్ల పనులను జనవరిలో ప్రారంభిస్తామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ ధర గజానికి రూ.23 వేలు ఉందని, తాము రూ.65 వేలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**విశేష ప్రజాదరణ..**

హైదరాబాద్ మెట్రోరైలు అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. మెరుగైన రవాణాను అందిస్తోంది. తొలిరోజుల్లో సగటున 1.60 లక్షల నుంచి 2.10 లక్షల మంది రాకపోకలు సాగించగా, ప్రస్తుతం 5.6 లక్షల వరకు ప్రయాణిస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో సుమారు రూ.14,132 వేల కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. 2017 నవంబర్ నుంచి ఎల్‌బీనగర్–మియాపూర్(%ాదీఋఖ్రుఖతీ–వీఱఖుజూబతీ%), జేబీఎస్–ఎంజీబీఎస్, నాగోలు–రాయదుర్గం కారిడార్ల పరిధిలోని 69.2 కిలోమీటర్ల మార్గంలో రైళ్లు నడుస్తున్నాయి. ఆరంభంలో హైదరాబాద్ మెట్రోరైలు అధికారులు చాలా సవాళ్లను ఎదుర్కొన్నారు. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్అండ్‌టీ అధికారులు తీవ్రంగా కృషి చేసి ఆయా కారిడార్లలో పిల్లర్ల నిర్మాణానికి కావాల్సిన ఆస్తుల సేకరణకు పకడ్బందీగా చేశారు. సమర్థవంతంగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

**ప్రతి 3 నుంచి 6 నిమిషాలకో రైలు**

మెట్రోరైళ్లకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతున్న రైళ్లు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి రైలు వస్తుండటంతో ప్రయాణికులు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. కొవిడ్ కాలంలో ప్రయాణికుల సంఖ్య కొంతమేరకు తగ్గినా మళ్లీ పుంజుకుంది. కారిడార్–1లోని ఎల్‌బీనగర్‌లో రోజుకు 40 నుంచి 50 వేల మంది, కారిడార్ 3లోని రాయదుర్గంలో 35 నుంచి 40 వేల మంది ప్రయాణిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కారిడార్–2 జేబీఎస్–ఎంజీబీఎస్‌లో తక్కువ మొత్తంలో ఉంటున్నారని, ఈ మార్గంలో రోజులో గరిష్ఠంగా 25 వేలు దాటడం లేదని పేర్కొంటున్నారు. వచ్చే మూడేళ్లలో 80 కోట్ల మందికి చేరేందుకు ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.